PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....




ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 61, సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, మంగళవారం - 21 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## రెండు అఫిడవిట్‌లలో రూ.100 కోట్లకు పైగా తేడా!

● హీరో విజయ్‌కి హైకోర్టు నోటీసులు



●తిరుచ్చి, పెరంబూర్ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న విజయ్

●రెండు అఫిడవిట్‌లలో వేర్వేరు ఆస్తుల వివరాలు పేర్కొన్నారంటూ పిటిషన్

2లో

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయవంతంగా సైనస్ సర్జరీ

●చాలాకాలంగా వేధిస్తున్న సమస్య.. పవన్‌కు జరిగిన సర్జరీ ఇదే!



●హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో ఎండోస్కోపిక్ విధానంలో చికిత్స

●పది రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన

2లో

## ఎమ్మెల్సీల ఫైల్‌పై ఉత్కంఠ.. గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

●కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఆమోదించాలని విజ్ఞప్తి



●మంత్రిగా అజారుద్దీన్‌కు సమీపిస్తున్న ఆరు నెలల గడువు

2లో

# డీఎంకే నిర్ణయంతో దక్షిణాదికి తీరని నష్టం

## కోయంబత్తూరులో ఏపీ సీఎం చంద్రబాబు ప్రెస్ మీట్

★కోయంబత్తూరులో సీఎం చంద్రబాబు

★తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు

★మహిళా, డీలిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించిన డీఎంకే, కాంగ్రెస్‌పై ఆగ్రహం

★ఇండియా కూటమి చర్యల వల్ల మహిళలు, దక్షిణాది రాష్ట్రాలు నష్టపోయాయని విమర్శ

★గతంలో ప్రగతిశీల రాష్ట్రమైన తమిళనాడు ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిందని వ్యాఖ్య

★తెలుగు గంగ తరహాలోనే గంగా-కావేరి నదుల అనుసంధానం జరగాలని ఆకాంక్ష




అమరావతి: మహిళా రిజర్వేషన్ బిల్లు, డీ-లిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్, డీఎంకే సహా ఇండియా కూటమి పార్టీలు మహిళలను ఓడించాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడులోని కోయంబత్తూరులో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మిగతా..2లో



## దక్షిణాదిపై జనసేన ఫోకస్.. కేరళలో పార్టీ విస్తరణకు తొలి అడుగు

▶▶కేరళలో పార్టీ బలోపేతంపై ఎమ్మెల్సీ నాగబాబు కీలక సమావేశం

▶▶వివిధ పార్టీల నుంచి 200 మందికి పైగా నేతలు జనసేనలో చేరిక

▶▶పవన్ కల్యాణ్ ఆదేశాలతోనే ఇతర రాష్ట్రాల్లో విస్తరణ అని ప్రకటన

2లో



## సుర్రుమన్న సూరీడు

▶▶రాష్ట్రవ్యాప్తంగా పెరిగిన ఎండ తీవ్రత

▶▶279 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు

▶▶కర్నూలు జిల్లా నగరడోనలో 45.4 డిగ్రీల నమోదు

▶▶అక్కడక్కడా తేలికపాటి వర్షాలకు ఆస్కారం

2లో



## ఎక్కడ వందశాతం రుణమాఫీ అయినా రాజీనామా చేస్తా

●ఆంధ్రాకు నీళ్లివ్వాలనే రాష్ట్ర ప్రాజెక్టుల విస్మరణ

●ఆ కుట్రలో భాగంగానే కేంద్రమంత్రి ఇంటికి సీఎం

●మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణ

●ఖమ్మంలో రైతులను పట్టించుకోని ముగ్గురు మంత్రులంటూ విమర్శ

2లో

## మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన పిల్లర్ ను పరిశీలించిన రేవంత్ రెడ్డి

యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన, ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజీని మంత్రుల బృందంతో కలిసి స్వయంగా పరిశీలించారు. కుంగిపోయిన 7వ నంబర్ పిల్లర్‌తో పాటు పగుళ్లు ఇచ్చిన ఇతర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించిన సీఎం, తాజా పరిస్థితులపై ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం రాకముందే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం యుద్ధప్రాతిపాదికన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్లే ప్రాజెక్టుకు ఈ దుస్థితి పట్టిందని పరోక్షంగా సంకేతాలిస్తూనే, నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఈ పర్యటనలో ఆయన వెంట ఉన్నారు. మేడిగడ్డ పర్యటన అనంతరం కాటారంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు సీఎం చేరుకుంటారు. ఈ వేదిక నుంచే ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'రైతు భరోసా' రెండో విడత నిధులను ఆయన విడుదల చేయనున్నారు.

# కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ

## భూపాలపల్లి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం

రూ.198 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శ్రీకారం

హైదరాబాద్: కాళేశ్వరంలోని ఆలయ అభివృద్ధి పనులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి తొలుత కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజీకి చేరుకుని, ఎన్డీఎస్ఏ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కలిసి బ్యారేజీని పరిశీలిస్తారు. ఇరిగేషన్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారు. అక్కడి నుంచి కాటారం మండలం నస్తూరిపల్లికి వెళ్తారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతారు. ఈ సభలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేస్తారు.



## ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా పలు ఒప్పందాలు

మూడు రోజుల భారత పర్యటనకు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు

•ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునేలా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం

ఢిల్లీ: ప్రతి రంగంలోనూ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. మిగతా..2లో

# మోదీ ఝాల్‌ముఢీ.. ..

## ఝార్ఖండ్ సీఎం హెలికాప్టర్‌కు ల్యాండింగ్ బంద్!

ప్రచారంలో భాగంగా ఝాల్‌ముఢీ తిన్న ప్రధాని మోదీ

మోదీ పర్యటన వల్లే సోరెన్ హెలికాప్టర్‌కు ల్యాండింగ్ నిరాకరించారన్న టీఎంసీ

ఇది ఆదివాసీ వ్యతిరేక చర్య అంటూ టీఎంసీ ఆరోపణ

"లూటీలో పీహెచ్‌డీ" చేసిందంటూ టీఎంసీపై మోదీ విసుర్లు



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో ఓ చిన్నపాటి స్నాక్ బ్రేక్ పెద్ద రాజకీయ దుమారానికి దారితీసింది. ప్రధాని నరేంద్ర మోదీ రోడ్డు పక్కన 'ఝాల్‌ముఢీ' తినడం కోసం మిగతా..2లో

# ఇరాన్ దెబ్బకు అమెరికా ఆయుధాలు తుస్!

ఇరాన్ దాడుల ముందు విఫలమైన అమెరికా రక్షణ వ్యవస్థలు

ధ్వంసమైన థాడ్, పేట్రియాట్ రాడార్లు

వందలాది క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్ ఏకకాలంలో దాడి

లక్షల కోట్లు పెట్టి కొన్న ఆయుధాలు

పనిచేయకపోవడంతో గల్ఫ్ దేశాల ఆందోళన



ఢిల్లీ: గల్ఫ్ దేశాలకు రక్షణగా నిలుస్తాయని భావించిన అమెరికా అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థలు ఇరాన్ దాడుల ముందు ఘోరంగా విఫలమయ్యాయి. సుమారు 12 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి సమకూర్చుకున్న ఈ రక్షణ కవచం, ఇరాన్ క్షిపణుల మిగతా..2లో



చెన్నై సూపర్ 6... 20 పాయింట్ల ప్రత్యేక

## మేనిఫెస్టో విడుదల చేసిన స్టాలిన్

చెన్నై జిల్లాకు 'సూపర్ 6' పేరుతో ప్రత్యేక మేనిఫెస్టో

తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, చెన్నై జిల్లాను లక్ష్యంగా చేసుకుని 'చెన్నై సూపర్ 6' పేరుతో ఒక ప్రత్యేక ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. నగర మౌలిక సదుపాయాలు, రవాణా, పట్టణ సౌకర్యాలు, భవిష్యత్ ఆర్థిక వృద్ధి వంటి ఆరు కీలక రంగాల్లో మొత్తం 20 హామీలను ఇందులో పొందుపరిచారు.

మిగతా..2లో

## హర్ముజ్ జలసంధి వద్ద భారత నౌకలపై కాల్పులు.. ఇరాన్ ఏమన్నదంటే?

ఢిల్లీ: హర్ముజ్ జలసంధిలో ఇటీవల రెండు భారత నౌకలపై కాల్పులు జరిపిన ఘటనపై ఇరాన్ స్పందించింది. భారత జెండా కలిగిన నౌకలపై కాల్పులు జరిపింది తమ దళాలేనా అన్న అంశంపై దర్యాప్తు చేపట్టినట్లు ఇరాన్ వెల్లడించింది. ఈ మేరకు ఆ దేశ ప్రతినిధి ఇస్మాయిలీ బాఘేయి మాట్లాడుతూ, మా బలగాలే భారత నౌకలను లక్ష్యంగా చేసుకున్నాయా అనే అంశంపై సంబంధిత సంస్థలు విచారణ చేపట్టాయని అన్నారు. హర్ముజ్ జలసంధిలో ఐఆర్‌జీసీ అనుమతి లభించిన అనంతరం ప్రయాణిస్తున్న రెండు భారత నౌకలపై కాల్పులు జరిగాయి. దీనితో ఆ రెండు నౌకలు తిరిగి పర్షియన్ గల్ఫ్‌లోకి వెళ్లిపోయాయి. ఒక నౌకలో 20 లక్షల బ్యారెళ్ల చమురు ఉంది. ఈ ఘటనపై భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీకి కేంద్రం సమన్లు జారీ చేసింది. ఇరాన్ జలసంధిని తెరిచినట్లు ప్రకటించిన తర్వాత ఈ నౌకలు బయల్దేరగా, వాటిపై కాల్పులు జరగడంతో భారత్ తీవ్రంగా స్పందించింది.

## బీసీసీఐ కొత్త వ్యూహం.. ఒకేసారి రెండు భారత జట్లు.. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో రెండో జట్టు!

ఢిల్లీ: బీసీసీఐ టీ20 ఫార్మాట్‌లో సరికొత్త ప్రయోగానికి సిద్ధమవుతోంది. అంతర్జాతీయ షెడ్యూల్స్ బిజీగా మారుతున్న నేపథ్యంలో ఒకేసారి రెండు భారత జట్లను ఆడించేందుకు భారీ ప్రణాళిక రచిస్తోంది. ఐపీఎల్ ద్వారా వెలుగులోకి వస్తున్న యువ ప్రతిభను సద్వినియోగం చేసుకుంటూ, దాదాపు 30-35 మంది ఆటగాళ్లతో బలమైన పూల్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించింది. ఈ ఏడాది చివర్లో ఏషియన్ గేమ్స్, వెస్టిండీస్ టీ20 సిరీస్ ఒకే సమయంలో జరగనుండటంతో ఈ ఆలోచనకు బీసీసీఐ పదునుపెట్టింది. ఈ ప్రణాళిక గురించి బీసీసీఐకి చెందిన ఓ ఉన్నతాధికారి జాతీయ మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. “ఏషియన్ గేమ్స్, వెస్టిండీస్ టీ20 సిరీస్ రెండూ ఒకేసారి జరగనున్నాయి. కాబట్టి మనం రెండు టీ20 జట్లను ఆడించాల్సి ఉంటుంది. ఇప్పటి నుంచే 30-35 మంది ఆటగాళ్లతో కూడిన ఒక పూల్‌ను సిద్ధంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం“ అని ఆయన వివరించారు. రాబోయే ఐర్లాండ్ పర్యటనకు కూడా పెద్ద స్క్వాడ్‌ను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ వ్యూహం ఏషియన్ గేమ్స్ వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్ కూడా భాగం కానుండటంతో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఇది దీర్ఘకాలిక వ్యూహమని స్పష్టమవుతోంది. ఈ ప్రణాళికకు రాబోయే ఐర్లాండ్ పర్యటన ఒక పరీక్షా వేదికగా మారనుంది. అలాగే, సెప్టెంబర్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరగనున్న 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో యువ ఆటగాళ్ల సత్తాను పరీక్షించే అవకాశం ఉంది. బ్యాటింగ్ విభాగంలో యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య, అంగ్‌క్రిష్ రఘువంశీ వంటి యువ కెరటాలతో పాటు రజత్ పటీదార్, ఆయుష్ బదోని పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఆల్-రౌండర్ల కోటాలో శశాంక్ సింగ్, అనుకుల్ రాయ్ వంటి వారికి అవకాశాలు దక్కవచ్చు. ఇక, బౌలింగ్‌లో రవి బిష్ణోయ్, ఖలీల్ అహ్మద్, ప్రసిద్ధ్ కృష్ణ, అశోక్ శర్మ, కార్తీక్ త్యాగి వంటి పేసర్లు రేసులో ఉన్నారు. వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ ముందున్నాడు. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మొత్తంమీద కేవలం 15 మంది ఆటగాళ్లపైనే కాకుండా, 35 మందితో ఒక బలమైన సైన్యాన్ని సిద్ధం చేయడం ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు బీసీసీఐ పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతోంది.

## జపాన్‌లో 7.4 తీవ్రతతో భారీ భూకంపం

జపాన్: జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఉత్తర జపాన్‌లో రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో భూప్రకంపనలు వచ్చాయి. దీనితో అధికారులు తీర ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతంలో మూడు మీటర్ల మేర అలలు ఎగిసిపడవచ్చని జపాన్ మెట్రోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4.54 గంటలకు ఉత్తర జపాన్‌లో సన్రికు ప్రాంతంలో భూకంపం సంభవించింది. సముద్రమట్టం నుంచి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. తీర ప్రాంత ప్రజలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు సురక్షిత ప్రాంతాల్లో, ఎత్తైన ప్రదేశాల్లోనే ఉండాలని అధికారులు పౌరులకు సూచించారు. జపాన్ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా భూకంపాలు సంభవించే దేశాల్లో ఒకటి. సాధారణంగా ప్రతి సంవత్సరం దాదాపు 1,500 వరకు భూకంపాలు సంభవిస్తాయి.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయవంతంగా సైనస్ సర్జరీ

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం నాడు శస్త్రచికిత్స జరిగింది. శుక్రవారం అస్వస్థతకు గురవడంతో హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరిన ఆయనకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ముక్కుకు సంబంధించిన ‘ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ’ని విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని వైద్య వర్గాలు తెలిపాయి. అయితే, వైద్యుల సూచన మేరకు పవన్ కల్యాణ్‌కు కనీసం 10 రోజుల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. పవన్ చాలా కాలంగా దీర్ఘకాలిక సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. మందులతో తగ్గకపోవడంతో వైద్యులు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఎండోస్కోప్ ద్వారా నిర్వహించే ఈ సర్జరీలో సైనస్ మార్గాల్లో అడ్డంకులుగా ఉన్న పాలిప్స్‌ను, వాపును తొలగిస్తారు. భవిష్యత్తులో శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ సర్జరీ దోహదపడుతుంది. సర్జరీ అనంతరం వారం రోజుల పాటు బరువులు ఎత్తడం, ముక్కును గట్టిగా చీదడం వంటివి చేయకూడదని వైద్యులు సూచించారు. గత కొన్నేళ్లుగా పవన్ సైనస్, ఆస్తమా, నడుం నొప్పితో పాటు తరచూ జ్వరాల బారిన పడుతున్నారు. రాజకీయాల్లోకి వచ్చాక పని ఒత్తిడి, దీక్షల కారణంగా ఆయన ఆరోగ్యంపై సరైన శ్రద్ధ పెట్టడం లేదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2018, 2024 సంవత్సరాల్లో తిరుమలకు నడకమార్గంలో వెళ్లినప్పుడు కూడా ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇప్పుడు సర్జరీ జరిగిన నేపథ్యంలో ఆయన ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని పార్టీ శ్రేణులు, అభిమానులు కోరుకుంటున్నారు.

## ఎమ్మెల్సీల ఫైల్‌పై ఉత్కంఠ.. గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం వ్యవహారం మరోసారి వేడెక్కింది. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రొఫెసర్ కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌ల పేర్లను వెంటనే ఆమోదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరారు. మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డితో కలిసి ఆయన లోక్‌భవన్‌లో గవర్నర్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ నియామకంపై ప్రభుత్వం ఇంత పట్టుదలగా ఉండటానికి ప్రధాన కారణం అజారుద్దీన్ మంత్రి పదవి. గత ఏడాది అక్టోబర్ 31న మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఏప్రిల్ 30 లోపు చట్టసభ సభ్యుడు కావాల్సి ఉంది. గడువుకు కేవలం 10 రోజులే సమయం ఉండటంతో ఈ అంశం అత్యంత కీలకంగా మారింది. మంత్రివర్గం ఆమోదించి పంపిన ఈ ఫైల్ కొన్ని న్యాయపరమైన కారణాలతో గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలోనే శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ జనరల్ కూడా గవర్నర్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. అయితే, సోమవారం (ఏప్రిల్ 22) ఇదే అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. దీంతో కోర్టు తీర్పు వచ్చేవరకు గవర్నర్ వేచి చూస్తారా, లేక ముందే నిర్ణయం తీసుకుంటారా అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ గడువులోగా ఆమోదం లభించకపోతే, అజారుద్దీన్‌తో రాజీనామా చేయించి తిరిగి ప్రమాణ స్వీకారం చేయించే ప్రత్యామ్నాయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు, విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాల గురించి కూడా చర్చ జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని సీఎం గవర్నర్‌కు పరిచయం చేశారు.

## మరో 100 జన్మలెత్తినా అమరావతి పూర్తి కాదు అంబటి రాంబాబు

అమరావతి: రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడుస్తున్నా ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధాని లేకపోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కారణమని అంబటి రాంబాబు విమర్శించారు. రాజధాని నిర్మాణం పేరుతో కేవలం అవినీతి, కమీషన్ల కోసమే అమరావతిని వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రం నిధులిచ్చినా శాశ్వత భవనాలు కట్టకుండా, తాత్కాలిక కట్టడాలతో కాలక్షేపం చేశారని మండిపడ్డారు. “అమరావతి అనేది ఎప్పటికీ పూర్తికాని ఒక అంతులేని కథ. ఈ జన్మలోనే కాదు, మరో 100 జన్మలెత్తినా అది పూర్తి కాదు“ అంటూ అంబటి ఎద్దేవా చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ‘మూడు రాజధానుల‘ ద్వారా అభివృద్ధిని వికేంద్రీకరించాలని చూస్తే, చంద్రబాబు వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అడ్డుకున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అమరావతి అంశాన్ని నాన్చుతున్నారని దుయ్యబట్టారు.

## రెండు అఫిడవిట్‌లలో రూ.100 కోట్లకు పైగా తేడా!

తమిళనాడు: 2026 తమిళనాడు శాసనసభ ఎన్నికల కోసం తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ప్రకటించిన ఆస్తులలో అవకతవకలు ఉన్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన మద్రాస్ హైకోర్టు ఆయనకు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఏ. ధర్మాధికారి, జస్టిస్ జి. అరుల్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం, విజయ్‌కు, ఆదాయపు పన్ను డైరెక్టర్ జనరల్, భారత ఎన్నికల సంఘం, పెరంబూర్ మరియు తిరుచిరాపల్లి (తూర్పు) నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు నోటీసులు జారీ చేసింది. విజయ్ తిరుచ్చి, పెరంబూర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు. విజయ్ రెండు నియోజకవర్గాల్లో సమర్పించిన అఫిడవిట్‌లలో తేడాలు ఉన్నాయంటూ చెన్నైకి చెందిన విఘ్నేష్ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పెరంబూర్‌లో సమర్పించిన అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలను రూ.115 కోట్లుగా, తిరుచ్చిలో సమర్పించిన అఫిడవిట్‌లో రూ.220 కోట్లుగా పేర్కొన్నారని పేర్కొన్నారు. ఇంత తేడా ఎందుకు చూపించవలసి వచ్చిందో వివరించేలా ఎలాంటి అనుబంధ పత్రాన్ని విజయ్ ఇవ్వలేదని తెలిపారు.

## డీఎంకే నిర్ణయంతో దక్షిణాదికి తీరని నష్టం

అమరావతి: మహిళా రిజర్వేషన్ బిల్లు, డీ-లిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్, డీఎంకే సహా ఇండియా కూటమి పార్టీలు మహిళలను ఓడించాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడులోని కోయంబత్తూరులో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ఈ బిల్లులను తీసుకొస్తే, కేవలం సంకుచిత రాజకీయాల కోసం డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు వాటిని అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. “మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్, డీఎంకే పార్టీలు మహిళలకు తీరని ద్రోహం చేశాయి. ఈ బిల్లును ఎందుకు వ్యతిరేకించాల్సి వచ్చిందో డీఎంకే ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ నిర్ణయంతో ఇండియా కూటమి ఓడించింది ఎన్డీఏను కాదు, దేశంలోని మహిళలను. దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళల ఆకాంక్షలను ఈ పార్టీలు ఎందుకు గుర్తించడం లేదు?“ అని ప్రశ్నించారు. మహిళల కోసం తాను చాలా కాలంగా పోరాడుతున్నానని, 2029 ఎన్నికల నాటికే ఈ రిజర్వేషన్లు అమలు కావాలని ప్రధాని మోదీ భావించారని గుర్తు చేశారు. డీ-లిమిటేషన్ బిల్లు ప్రాముఖ్యతను వివరిస్తూ.. “కేంద్రం ప్రతిపాదించిన ఈ బిల్లు వల్ల తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో సీట్లు గణనీయంగా పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మెరుగయ్యేదని ఆయన వివరించారు. 50 శాతం సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెబుతుంటే డీఎంకే ఎందుకు అడ్డుకుంది? దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగాలని డీఎంకే కోరుకుంటోందా? డీఎంకే తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మహిళలు, దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయి“ అని చంద్రబాబు అన్నారు. 2027 సెన్సస్ ప్రకారం డీ-లిమిటేషన్ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రభుత్వ పాలనపై కూడా ఆయన విమర్శలు చేశారు. ఒకప్పుడు ప్రగతిశీల రాష్ట్రంగా ఉన్న తమిళనాడు, ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిందని, రాష్ట్రంలో అనేక కుంభకోణాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. తాను సీఎంగా ఉన్నప్పుడు తమిళనాడుకు తాగునీరు అందించేందుకు తెలుగు గంగ ప్రాజెక్టును చేపట్టామని గుర్తుచేశారు. గంగా-కావేరీ నదుల అనుసంధానం జరిగితే దేశవ్యాప్తంగా నీటి కొరత తీరుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనంతో, పారదర్శక విధానాలతో పనిచేయాలని ఆయన హితవు పలికారు.

## ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా పలు ఒప్పందాలు

మొదటి పేజి తరువాయి

దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారతదేశానికి వచ్చారు. ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా ప్రధాని మోదీ, లీ జే మ్యూంగ్ సమక్షంలో పలు అవగాహన ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, చిప్స్ నుంచి షిప్స్ వరకు, టాలెంట్ నుంచి సాంకేతిక వరకు, ఎంటర్‌టైన్మెంట్ నుంచి ఎనర్జీ వరకు ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వాణిజ్య ఒప్పందాల విలువ 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.

## చెన్నై సూపర్ 6... 20 పాయింట్ల ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసిన స్టాలిన్

మొదటి పేజి తరువాయి

పట్టణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా, చివరి మైలు కనెక్టివిటీ కోసం 1,000 కొత్త మినీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు డీఎంకే హామీ ఇచ్చింది. ఈ బస్సులు వీధులను బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, రైల్వే హబ్‌లతో కలుపుతాయి. దీనికి తోడు, ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని 25 శాతం వరకు తగ్గించేందుకు ఏఐ (ఏఐ) ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను తీసుకొస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. ఎన్నూర్ నుంచి పూంజేరి వరకు చెన్నై పెరిఫెరల్ రోడ్ ప్రాజెక్టుతో సహా పదికి పైగా ప్రధాన పథకాలను 2027 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మెట్రో రైలు విస్తరణ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను 2028 నాటికి, భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2029 నాటికి ప్రపంచ స్థాయి రహదారి మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని, రూ.10,000 కోట్ల పెట్టుబడితో ‘గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‘ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఏఐ, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ వంటి రంగాలపై దృష్టి సారించే ఈ కేంద్రం ద్వారా 20,000 అధిక వేతన ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, వీధికుక్కల సమస్యకు శాస్త్రీయ పరిష్కారంగా, యానిమల్ బెర్త్ కంట్రోల్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తామని, వెటర్నరీ వైద్యులు, డాగ్ క్యాచర్ల సంఖ్యను మూడు రెట్లు పెంచుతామని తెలిపారు. వీటితో పాటు, మెట్రో వాటర్ కనెక్షన్లు లేని ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు, అన్ని నివాస ప్రాంతాల్లో హై-ఇంటెన్సిటీ వీధి దీపాలు వంటి హామీలను కూడా ఈ మేనిఫెస్టోలో పొందుపరిచారు.

## డీఎంకే పాలనలో ప్రజల మధ్య విద్వేషాలు రగిల్చారు

అమరావతి: మహిళా రిజర్వేషన్ బిల్లు, డిలిమిటేషన్ బిల్లును అడ్డుకుని డీఎంకే సహా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు చారిత్రక తప్పిదం చేశాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. వారి తప్పుడు నిర్ణయం వల్ల మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీఏ అభ్యర్థుల తరఫున అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, స్థానిక వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎంకే, దాని మిత్రపక్షాల వైఖరిని తీవ్రంగా తప్పుపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చట్టం తీసుకువస్తే.. డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ వంటి పార్టీలు దానిని వ్యతిరేకించాయని చంద్రబాబు మండిపడ్డారు. అదేవిధంగా, కేంద్రం ప్రతిపాదించిన డిలిమిటేషన్ బిల్లుతో దక్షిణ భారతదేశానికి సీట్లు పెరగవని అపోహ సృష్టించారని, వాస్తవానికి ఈ బిల్లుతో కనీసం 50 శాతం మేర సీట్లు పెరిగి దక్షిణాదికి మేలు జరిగేదని వివరించారు. “గడచిన 30 ఏళ్లుగా మహిళలు తమకు 33 శాతం రిజర్వేషన్ వస్తుందని ఎదురు చూస్తున్నారు. గతంలో దేవెగౌడ ప్రధానిగా ఉన్నప్పుడు ఈ బిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ అడ్డుకుంది. ఇప్పుడు మోదీ ప్రభుత్వం తెస్తే ఇండి కూటమి పార్టీలు అడ్డుకున్నాయి. మహిళలకు అదనంగా సీట్లు పెంచే ప్రయత్నాన్ని వ్యతిరేకించడం ద్వారా మహిళా సాధికారతను నిలిపేశారు. దీనిపై ఆ పార్టీలు మహిళలకు సమాధానం చెప్పాలి“ అని చంద్రబాబు డిమాండ్ చేశారు.

డీఎంకే పాలనలో తమిళనాడు విధ్వంసం

గతంలో తమిళనాడు బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉండేదని, కానీ డీఎంకే పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని చంద్రబాబు విమర్శించారు. “గడచిన ఐదేళ్లుగా చెన్నై అభివృద్ధి ఆగిపోయింది. తమిళనాడుకు అప్పులు పెరిగాయి, యువత డ్రగ్స్ బారిన పడుతున్నారు, నేరాల రేటు పెరిగిపోయింది. డీఎంకే పాలనలో తమిళ ప్రజల మధ్య విభేదాలు, విద్వేషాలను రగిల్చారు. కేంద్రం లక్షల కోట్ల రూపాయలు అందిస్తున్నా, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో డీఎంకే విఫలమైంది“ అని ఆరోపించారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే అభివృద్ధి పరుగులు పెడుతోందని చంద్రబాబు ఉదహరించారు. “మేం ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు రాష్ట్రాన్ని ఓ పార్టీ విధ్వంసం చేసింది. 2024లో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వచ్చాక, కేవలం 22 నెలల్లోనే అభివృద్ధిని పట్టాలెక్కించాం. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్, క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ వంటివి కేంద్ర ప్రభుత్వ చేయూతతోనే సాధించగలుగుతున్నాం. సంస్కరణలతో ముందుకు వెళ్తేనే భవిష్యత్తు ఉంటుంది“ అని స్పష్టం చేశారు.

తెలుగు గంగ నుంచి గోదావరి-కావేరి దాకా

తమిళనాడుతో తెలుగు వారికి ఉన్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలోనే తెలుగు గంగ ద్వారా చెన్నైకి నీరిచ్చామని, ఇప్పుడు నదుల అనుసంధానం ద్వారా గోదావరి నీళ్లను తమిళనాడుకు ఇవ్వవచ్చని భరోసా ఇచ్చారు. “గంగ-కావేరి నదుల అనుసంధానం జరగాలి. ప్రధాని మోదీ ఆ దిశగా కృషి చేస్తున్నారు. గోదావరి-కావేరి నదులు అనుసంధానమైతే తమిళనాడు నీటి కష్టాలు తీరుతాయి. దేశానికి నీటి భద్రత వస్తే అదే శ్రీరామరక్ష“ అని అన్నారు. ఎన్టీఆర్-ఎంజీఆర్ మధ్య ఉన్న స్నేహాన్ని, తన వివాహం చెన్నైలోనే జరగడాన్ని కూడా చంద్రబాబు ప్రస్తావించారు.

ద్రవిడ సంస్కృతి.. తమిళ సోదరుల స్ఫూర్తి

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలది ద్రవిడ సంస్కృతేనని చంద్రబాబు అన్నారు. అత్యంత ప్రాచీన భాష అయిన తమిళాన్ని, తమ తల్లి భాషను తమిళులు ప్రేమించినంతగా ఎవరూ ప్రేమించలేరని కొనియాడారు. “క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే మనస్తత్వమే తమిళ సోదరుల విజయ రహస్యం. సుబ్రమణ్య భారతి, కణ్ణగి, తిరువళ్లవర్ లాంటి ఎందరో మహానుభావులు ఈ గడ్డ నుంచే వచ్చారు. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటానికే కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం“ అని తెలిపారు. జయలలిత స్థాపించిన ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడు బీజేపీ చీఫ్ నయనార్ నాగేంద్రన్, కోయంబత్తూరు నార్త్ అభ్యర్థి వానతి శ్రీనివాసన్, సౌత్ అభ్యర్థి అమ్మన్ కే. అర్జున్ సహా పలువురు ఎన్డీఏ అభ్యర్థులు పాల్గొన్నారు.

## మోదీ ఝాల్‌మురీ.. .. ఝార్ఖండ్ సీఎం హెలికాప్టర్‌కు ల్యాండింగ్ బంద్!

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో ఓ చిన్నపాటి స్నాక్ బ్రేక్ పెద్ద రాజకీయ దుమారానికి దారితీసింది. ప్రధాని నరేంద్ర మోదీ రోడ్డు పక్కన ‘ఝాల్‌మురీ‘ తినడం కోసం తన పర్యటనను పొడిగించారని, ఆ కారణంగానే ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ హెలికాప్టర్‌కు ల్యాండింగ్ అనుమతి నిరాకరించారని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) తీవ్రంగా ఆరోపించింది. ఆదివారం ఝార్గ్రామ్‌లో ఓ బహిరంగ సభ ముగించుకున్న ప్రధాని మోదీ తన కాన్వాయ్‌ను ఆపి మరీ రోడ్డు పక్కన ఉన్న బండి వద్ద ఝాల్‌మురీ (మురమురాల మిశ్రమం) రుచి చూశారు. ఓ సాధారణ వ్యక్తిలా వ్యాపారితో ముచ్చటిస్తూ “ఉల్లిపాయలు వేస్తారా?“ అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన జేబులో నుంచి డబ్బులు తీసి చెల్లించడం అక్కడున్న వారిని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే, ఈ ఘటనపై టీఎంసీ తీవ్రస్థాయిలో మండిపడింది. కేవలం ఫోటోషూట్ల కోసమే ప్రధాని తన పర్యటనను అనవసరంగా పొడిగించారని, దానివల్లే ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఆయన భార్య ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌కు ల్యాండింగ్ క్లియరెన్స్ లభించలేదని ఆరోపించింది. “ఆదివాసీ నాయకులను గంటల తరబడి వేచి చూసేలా చేసి, చివరికి వారిని రాంచీకి తిప్పి పంపారు. ఇది ముమ్మాటికీ ఆదివాసీ వ్యతిరేక చర్య“ అని టీఎంసీ తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ వివాదం కొనసాగుతుండగానే, ప్రధాని మోదీ టీఎంసీపై తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేశారు. మేదినీపూర్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ... “గత 15 ఏళ్లలో తృణమూల్ ప్రభుత్వం లూటీ చేయడంలో పీహెచ్‌డీ చేసింది. మమతా బెనర్జీ సర్కార్ కేవలం చొరబాటుదారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోంది“ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రైతులు, యువతను విస్మరించి అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

## ఎక్కడ వందశాతం రుణమాఫీ అయినా రాజీనామా చేస్తా

, ఖమ్మం: “ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు నదీ జలాలను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుంటే.. అక్కడికి నీళ్లు వెళ్లాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్‌రెడ్డి సమ్మక్క సాగర్‌కు అనుమతులు తీసుకురావడం లేదు. మేడిగడ్డ, సీతారామ ప్రాజెక్టులను పక్కనబెట్టారు”అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరి నీళ్లను ఏపీకి మళ్లించే కుట్రలో భాగంగానే ఇటీవల కేంద్రమంత్రి ఇంటికి అల్పాహారానికి వెళ్లారని, తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్రాకు కొమ్ముకాస్తున్నారన్నారు. నిజాయతీ ఉంటే పెండింగ్ ప్రాజెక్టుల పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లాలోనే మక్కలు, వడ్లు కొనే దిక్కు లేదని, జిల్లాలో ముగ్గురు మంత్రులుండి ఏం లాభమని ప్రశ్నించారు.

రుణమాఫీ మొత్తం చేశామని అసెంబ్లీలో మంత్రి తుమ్మల చెప్పారని, ఆయన నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో ఏ ఊరికైనా వస్తానని.. లేకుంటే సిద్దిపేటకు రావాలని, ఎక్కడ వందశాతం రుణమాఫీ అయినా తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. లేని పక్షంలో ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులకు కమీషన్లపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదన్నారు. ముగ్గురు మంత్రులు ఒకే వేదికపై కూర్చొని అభివృద్ధి, రైతు సమస్యలపై చర్చించడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎక్కువగా మొక్కజొన్న సాగయ్యే ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే మక్కలు కొనడం లేదన్నారు. ఓ మంత్రి అనుచరులు భద్రాచలంలో గిరిజనుల నోళ్లుకొట్టి ఇసుక మాఫియా చేస్తూ రూ.వంద కోట్ల ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని, ఇక్కడ దోచుకొని దిల్లీలో కప్పం కడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎసైన్డ్ భూములు, 50 వేల ఎకరాల ఎస్సీ, ఎస్టీల భూములను కబ్జా పెట్టారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ముదిరాజ్, వైశ్య, యాదవ కార్పొరేషన్లకు నిధులు కేటాయించడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో కరోనా కాలంలోనూ రైతుబంధు ఇచ్చారని, కాంగ్రెస్ వచ్చినప్పటి నుంచి రూ.20 వేల కోట్లు ఎగ్గొట్టారని ఆరోపించారు. వెలుగుమట్లలో 800 పేదల ఇళ్లు కూల్చి 300 మందికి పట్టాలిచ్చారని, వారిలో సగం మంది కాంగ్రెస్ కార్యకర్తలే ఉన్నారన్నారు. కేసీఆర్ జర్నలిస్టులకు రూ.100 కోట్లతో సంక్షేమ నిధి కేటాయించి..ప్రెస్ అకాడమీ భవనం కడితే, కాంగ్రెస్ కనీసం అక్రిడిటేషన్ కార్డు ఇవ్వడంలేదన్నారు.

## ఇరాన్ దెబ్బకు అమెరికా ఆయుధాలు తుస్!

ఢిల్లీ: గల్ఫ్ దేశాలకు రక్షణగా నిలుస్తాయని భావించిన అమెరికా అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థలు ఇరాన్ దాడుల ముందు ఘోరంగా విఫలమయ్యాయి. సుమారు 12 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి సమకూర్చుకున్న ఈ రక్షణ కవచం, ఇరాన్ క్షిపణుల వర్షం ముందు నిలవలేకపోయింది. ఈ వైఫల్యం గల్ఫ్ దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. అమెరికాకు చెందిన లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ తయారుచేసిన థాడ్ (ఎనాూూణ), పేట్రియాట్ ప్యాక్-3 వంటి శక్తివంతమైన వ్యవస్థలు ఇరాన్ దాడిని నిలువరించలేకపోయాయి. సౌదీ అరేబియా, జోర్డాన్, యూఏఈలోని కీలక ఎయిర్‌బేస్‌లలో ఉన్న థాడ్ రాడార్లు ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. రక్షణ వ్యవస్థకు ‘కళ్లు‘గా భావించే ఈ రాడార్లు దెబ్బతినడంతో మొత్తం వ్యవస్థ కుప్పకూలింది. ఒకేసారి 400కి పైగా బాలిస్టిక్ క్షిపణులు, 1,000కి పైగా డ్రోన్లతో ఇరాన్ భారీ స్థాయిలో దాడికి పాల్పడింది. ఇంత పెద్ద సంఖ్యలో వస్తున్న క్షిపణులను అడ్డుకోవడం అమెరికా వ్యవస్థల వల్ల కాలేదు. ఇరాన్ ప్రయోగించిన ఒక్కో డ్రోన్ ఖరీదు కేవలం 20 వేల డాలర్లు కాగా, దానిని కూల్చేందుకు వాడే అమెరికా క్షిపణి విలువ మిలియన్ల డాలర్లలో ఉంటుంది. ఈ వ్యూహాత్మక వ్యత్యాసం కూడా అమెరికా రక్షణ వ్యవస్థలోని లోపాలను బయటపెట్టింది. దీంతో, అమెరికా ఆయుధాలపై పూర్తి నమ్మకంతో ఉన్న సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ వంటి గల్ఫ్ దేశాలు ఇప్పుడు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. భారీగా ఖర్చు చేసినా కీలక సమయంలో ఆయుధాలు పనిచేయకపోవడంతో, అమెరికా ఆయుధాల విశ్వసనీయతపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## దక్షిణాదిపై జనసేన ఫోకస్.. కేరళలో పార్టీ విస్తరణకు తొలి అడుగు

అమరావతి: ఏపీలో అధికారంలో భాగస్వామి అయిన జనసేన పార్టీ, ఇప్పుడు రాష్ట్ర సరిహద్దులు దాటి విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలపై దృష్టి సారించింది. తొలి అడుగుగా కేరళలో పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన నాయకత్వం నడుం బిగించింది. పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ కేరళ రాజధాని తిరువనంతపురంలో పర్యటించారు. స్థానిక నేతల అభ్యర్థన మేరకు తిరువనంతపురంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశం అనంతరం నాగబాబు, తాళ్లూరి రామ్ సమక్షంలో కేరళకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నుంచి సుమారు 200 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు. కాంగ్రెస్, రాష్ట్రీయ లోక్ దళ్, ఆల్ ఇండియా ముస్లిం లీగ్, నేషనల్ లేబర్ పార్టీ, హిందుస్థాన్ అవామీ మోర్చా వంటి పార్టీల నుంచి వచ్చిన వారికి కండువాలు కప్పి నాగబాబు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబు మాట్లాడుతూ.. దశాబ్దకాలం పాటు ప్రజాక్షేత్రంలో పోరాడి ఏపీలో అధికారంలోకి వచ్చామని, ఇక్కడి అభివృద్ధి, పాలన చూసి ఇతర రాష్ట్రాల వారు తమ ప్రాంతాల్లో జనసేనను విస్తరించాలనుకోవడం శుభపరిణామమని అన్నారు. ప్రాంతం, భాష వేరైనా జనసేన సిద్ధాంతాలు ఒక్కటేనని, అయితే స్థానిక అంశాలు, సమస్యలకు అనుగుణంగా పార్టీ విధానాలు ఉంటాయని స్పష్టం చేశారు. జనసేన ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్ భావజాలం భాషలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలను ఆకట్టుకుంటోందని తెలిపారు. దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి పార్టీ విస్తరణ కోసం అభ్యర్థనలు వస్తున్నాయని, పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు భవిష్యత్తులో అన్ని రాష్ట్రాల్లో పర్యటించి జనసేనను విస్తరించే ప్రయత్నాలు చేస్తామని వివరించారు.

## ఈ నెల 29న టీడీపీ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో పనిచేస్తోందని, ఈ వాస్తవాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రత్యర్థులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ సేవల విషయంలో తాము అనుసరిస్తున్న పారదర్శక విధానాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నేతలపై ఉందని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్య నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తాజా రాజకీయ పరిణామాలపై సమీక్షించారు. రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ, వాటిని ఒక్కొక్కటిగా అధిగమిస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకెళుతున్నామని చంద్రబాబు వివరించారు. ఈ కష్టాన్ని, ప్రభుత్వం పడుతున్న శ్రమను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. ప్రభుత్వంపైనా, కూటమి పార్టీలపైనా కొందరు పనిగట్టుకుని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, వివిధ మార్గాల ద్వారా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని స్పష్టం చేశారు. “ప్రజలకు వాస్తవాలు తెలిస్తే వారే విశ్లేషించుకుంటారు. పరిపాలనలో ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని వారికి వివరిస్తే, ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టేలా ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారు“ అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల్లో నాటి ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా, ప్రజలు వాస్తవాలను గ్రహించి కూటమికి అద్భుతమైన విజయాన్ని అందించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయడమే మన ప్రధాన బాధ్యత అని ఆయన అన్నారు. పార్టీలో నేతలకు, కార్యకర్తలకు మధ్య భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేసేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు, ‘కాఫీ కబుర్లు’ వంటి కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తరగతుల ద్వారా పార్టీ సిద్ధాంతాలను వివరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకునే అవకాశం కలుగుతోందని తెలిపారు. పార్టీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి విద్య, వైద్యం, ఉపాధి కోసం ‘ఎథిక్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్’ అనే వ్యవస్థను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఈ నెల 29వ తేదీన పార్టీ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించనుందని, దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని నేతలు ముఖ్యమంత్రికి తెలియజేశారు. అలాగే, త్వరలో జరగనున్న మహానాడు నిర్వహణ కమిటీల ఏర్పాటుపైనా కసరత్తు చేస్తున్నట్టు సీఎంకు వివరించారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

మంగళవారం - 21 -ఏప్రిల్ - 2026

## తాడిపత్రి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**పాల్గొన్న వెలుగు సంఘాల యానిమేటర్లు**



తాడపత్రి ఏప్రిల్ 20 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని జెసి ఫ్యామిలీ స్వగృహం నందు తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గానికి సంబంధించిన వెలుగు సంఘాల యానిమేటర్లలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు.అనంతరం వెలుగు సంఘాల యానిమేటర్లకు 144 మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు మరియు 23 స్వయం సహాయక సంఘాల సభ్యుల రుణాల 23 లక్షల రూపాయల చెక్కును ఆవిష్కరించారు. అనంతరం జెసి అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, సమాచార మార్పిడి వేగవంతం చేసేందుకు ఈ చర్య దోహదపడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ అధికారులు, కూటమి నాయకులు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి త్యాగం ప్రేమ సేవ గుణాలను అందించిన శ్రీ వాసవి మాత మార్గం అనుసరణీయం

**- డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు**

**- వాసవి శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించిన డీఎస్పీ మరియు శిద్దా జయశ్రీ**

**- వందలాది ద్విచక్ర వాహనాలతో ఆర్యవైశ్యుల శ్రీ వాసవి శోభాయాత్ర**



ఒంగోలు, నేటి శుభోదయ ::: ఒంగోలు నగరంలో ఏప్రిల్ 19 ఆదివారం సాయంత్రం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ తదియారాధన సంఘం కమిటీ సభ్యులు, భక్తులు, ఆర్యవైశ్యులు నిర్వహించిన శ్రీ వాసవి శోభాయాత్ర లో నగరంలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 400 ద్విచక్ర వాహనాలపై ఆర్యవైశ్య యువకులు, మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా జై వాసవి, జై జై వాసవి నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద నగర డి.ఎస్.పి ఆర్ శ్రీనివాసరావు, స్టెప్ సి ఇ ఓ పి. శ్రీమన్నారాయణ మరియు ఫస్ట్ లేడీ ఆఫ్ వాసవి క్లబ్స్ అంతర్జాతీయ సేవా సంస్థ శిద్దా జయశ్రీ లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పెద్దలు చిన్నలు ఎరుపు పసుపు, కాషాయ రంగు తలపాగాలు చుట్టి, చేత వాసవి పతాకాలు చేపట్టి ర్యాలీలో పాల్గొన్నారు. గాంధీ రోడ్డు, దక్షిణం బజార్, ఏనుగు చెట్టు వీధి, పప్పు బజార్, పత్తి వారి వీధి, పాత కూరగాయల మార్కెట్, కొత్తపట్నం బస్టాండ్ రామ్ నగర్ మొదటి వీధి, ట్రంక్ రోడ్డు, వన్ టౌన్





పోలీస్ స్టేషన్, కేశవ స్వామి పేట, రాజాపనగల్ రోడ్, పద్మాలయ బేకరీ, ఫ్యాన్సీ గూడ్స్ మర్చంట్ అసోసియేషన్, గాంధీ రోడ్ మీదుగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద శోభాయాత్ర ముగిసింది. ఈ సందర్భంగా డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరంలో ఆర్యవైశ్యులు వారి ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలను ఎంతో భక్తితో జరుపుకుంటూ ఆ కార్యక్రమం ప్రజలందరికీ తెలియాలని శోభాయాత్ర నిర్వహించడం ఎంతో ముదావహమని తెలిపారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు లోకానికి త్యాగం, ప్రేమ, సేవ, సహనాలను చూపారని, సమాజంలోని ప్రతి ఒక్కరూ త్యాగ గుణాన్ని అలవర్చుకోవాలని, సేవా గుణముతో సాటివారికి తోడ్పాటు అందించాలని ఉద్బోధించారు. ఆర్యవైశ్యులు సంఘటిత శక్తితో నగరంలోని గాంధీ రోడ్డులో గల 110 సంవత్సరాల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఎంతో భక్తి ప్రపత్తులతో జరుపుకోవడం, ఆ కార్యక్రమంలో పాల్గొనడం అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో హృద్యంగా ఉన్నదని తెలిపారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ తదియారాదన సంఘ సభ్యులు కార్యనిర్వాహన చేశారు.

## యాడికిలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**ఉపాధి హామీ కూలీలకు ఉచితంగా కూల్ వాటర్ క్యాన్లు అందజేత**




యాడికి ఏప్రిల్ 20 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను సోమవారం స్థానిక యాడికి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద అత్యంత ఘనంగా ఉపాధి హామీ కార్మికుల సమక్షంలో యాడికి మండల తెలుగుదేశం నాయకులు మరియు జెసి కుటుంబ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులు ఎండను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్నారని వారి ఆరోగ్య నిమిత్తం జెసి అష్మిత్ రెడ్డి ప్రతిరోజు వారికి చల్లని త్రాగునీరును సరఫరా చేయు కార్యక్రమంను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా



వారికి కూల్ వాటర్ క్యాన్స్ ను అందించడం జరిగింది. అలాగే ప్రయాణికులు మరియు బాటసారుల దాహార్తిని తీర్చడానికి బస్టాండ్ సర్కిల్లో చలివేంద్రమును కూడా ప్రారంభించడం జరిగింది. గత సంవత్సరము కూడా ఇదేవిధంగా చలివేంద్రమును జేసీ అభిమాని విశ్వం తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జెసి ఫ్యాన్స్ పాల్గొనడం జరిగింది..

## "న్యాయవాదుల పై దాడులు నిరసిస్తూ విధులు భహిష్కరించిన తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్"




తాడేపల్లిగూడెం ఏప్రిల్ 21 (అవినాష్ మారంపూడి- నేటి శుభోదయ):::రాష్ట్రంలో ఇటీవల ఇద్దరు న్యాయవాదుల హత్యలు, అలాగే మరో న్యాయవాదిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ (సోమవారం) విధులను బహిష్కరించింది. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కొవ్వూరి అప్పిరెడ్డి గారి నాయకత్వంలో న్యాయవాదులు నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు అప్పిరెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు చెందిన ఎల్లయ్య, ప్రకాశం జిల్లాకు చెందిన శ్రీరామ హరి ప్రసాద్ హత్యలు హేయమైన చర్యలని పేర్కొన్నారు. అదేవిధంగా అనంతపురం జిల్లాకు చెందిన న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డి పై జరిగిన దాడి ఘటన న్యాయవాదుల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్నారు.అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాదులు తమ వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూ సమాజానికి న్యాయం అందిస్తున్న సమయంలో వారిపై దాడులు జరగడం హేయకర మైనచర్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమల్లో ఉన్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇలాంటి చట్టాన్ని వెంటనే తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధ్యక్షుడు శ్రీ గోళ్ళ చంద్రశేఖర్ మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు.తదనంతరం న్యాయవాదులు ఆర్డీవో మరియు డీఎస్పీ కార్యాలయాలకు వెళ్లి డీఎస్పీ విశ్వనాథ్ గారికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొవ్వూరి అప్పిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కంకట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు గోళ్ళ చంద్రశేఖర్, ట్రెజరర్ కుండల కనకదుర్గ మహాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు తెన్నేటి జగ్జీవన్, బురిడి శ్రీనివాస్, శనివారపు వెంకట రామకృష్ణ, ఎం. సౌదామిని, సీనియర్ న్యాయవాదులు అరిటాకుల దశరధరామ్, డి.ఎన్.ఎస్. రవిప్రసాద్, ఎస్.ఎం.బి. భాషా, యడవల్లి మణికంఠ,పెనుగొండ నాగశేఖర్ కార్య వర్గ సభ్యులు మరియుతదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## "రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వంఅవసరం :ఎమ్మెల్యే బొలిశెట్టి,"



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 21(అవినాష్ మారంపూడి- నేటి శుభోదయ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయకత్వం అవసరమని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి చంద్రబాబుకు శక్తి ప్రసాదించాలని అమ్మవారి ప్రార్థించామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి విధ్వంసకర పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు నడిపిస్తున్న పరిపాలన దక్షుడు చంద్రబాబు అని అన్నారు. అమరావతి, పోలవరం తదితర బృహత్తర ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. చెత్త పుత్రుడు, చెత్త పత్రిక రాష్ట్రంలో అభివృద్ధి జరగకుండా అరాచకాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని, ఈ విషయం ప్రజలు గమనించాలన్నారు.40వేల కోట్లు అవినీతి చేసి, 18నెలలు జైలులో ఉన్న వ్యక్తి అధికారం చేపట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. గన్ లు, గొడ్డలి సంస్కృతిని తీసుకువచ్చారని విమర్శించారు. దారుణ పరిస్థితిలో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఈతకోట తాతాజీ,వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, తోట రాజా,ఎంపీపీ, కట్టు బోయిన వెంకటలక్ష్మి, చాపల రమేష్,వాడపల్లి సబ్మిషన్ కృష్ణ మోహన్,సుబ్బరాజు, పాలూరి వెంకటేశ్వరరావు, మద్దాల మణికుమార్, గట్టెం నాని,వెంగళరావు, ఒట్టికూటి అబ్బు, నల్లగంచి రాంబాబు, నర్సి సోమేశ్వరరావు, పసల కొండ, అడ్డగర్ల సూరి, పైబోయిన వెంకటరామయ్య, శ్రీరంగ అంజి,బుడ్డి, సాయిబాబా, మద్దిపాటి ధర్మేంద్ర, బేతిన గిరి, బడుగు పెద్ద, రామ లక్ష్మణ్, అయినం బాలకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మీ సమస్యలను లో పరిష్కరించుకోండి మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు




తాడేపల్లిగూడెం ఏప్రిల్ 21 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ వార్డుల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై కమిషనర్ కి నేరుగా వినతిపత్రాలు (అర్జీలు) అందజేశారు. డ్రైనేజీ, త్రాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, ఆస్తి పన్ను, పారిశుధ్యం తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ స్వయంగా పరిశీలించారు.ప్రతి అర్జీదారుతో మాట్లాడి సమస్యను తెలుసుకున్న కమిషనర్ వెంటనే సంబంధిత శాఖాధిపతులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును నిర్ణీత గడువులోగా పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయాలని తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని,ా+=ా ద్వారా ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చూస్తామని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, రెవెన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాధిపతులు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమానికి ఆనవాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**-పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్**



పెనమలూరు, ఏప్రిల్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) పోరంకి తెదేపా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు, ఆలోచనలకు అనుగుణంగా సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగేలా విద్యా వైద్యం పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ సైబరాబాద్ సాంకేతికతలో ప్రపంచ స్థాయి గుర్తింపు, అమరావతి రైతుల త్యాగాలకు గుర్తింపుగా అమరావతి శాశ్వతరాజధానికి చట్టబద్ధత,పోలవరం నిర్మాణం,కార్మికుల కుటుంబాల రక్షణ కొరకు విశాఖఉక్కు పరిశ్రమ పటిష్టత అనేక అంశాలలో ఆంధ్రరాష్ట్ర ప్రజలకు అండగా ఉండే 76 సంవత్సరాల నవ యువకులు దేశంలోనే గొప్ప నాయకుడు తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ మాట్లాడుతూ తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాల సాధన కోసం నిరంతరం శ్రమిస్తూ, సాంకేతిక పరిజ్ఞానంతో దేశవిదేశాల్లో ఆంధ్రప్రదేశ్ యువత ఉపాధి అవకాశాలు పొందేలా చేసిన కృషీవలుడు నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకువస్తూ పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ఆర్థిక అభివృద్ధికి అడుగులు వేస్తూ విజన్ 2027 ద్వారా దేశంలో ప్రత్యేక గుర్తింపు ఉండేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అడుగు జాడల్లో నడవడం అదృష్టంగా భావిస్తున్నామని స్పష్టం చేసిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్. కార్యకర్తలకు అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద ప్రసాద్, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్, రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి, నేరుసు రాజ్యలక్ష్మి, జంపనీ వెంకటేశ్వరరావు, దోనేపూడి రవి కిరణ్, అనంత నేని ఆజాద్, తుమ్మల రామ్ కుమార్, అంగిరేకుల మురళి, షేక్ ఇమామ్ సమీర్, పాదాల ప్రభాకర్,తమ్మ్మ అశోక చక్రవర్తి, మేడసాని రత్నకుమారి, దండమూడి సాయి సుధా, బొంగరాల అబ్రహం, సిరిగిరి మధు, కోసూరి రమేష్,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీవారిని దర్శించుకున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు



తిరుమల, ఏప్రిల్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు సోమవారం ఉదయం కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ నిబంధనల ప్రకారం దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రిపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని, ఆయన సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్-1 రాష్ట్రంగా ఎదగాలని ప్రార్థించినట్లు చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అందరిపై దేవుని కటాక్షం మెండుగా ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవ చేసే అవకాశం కలగాలని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న తన లక్ష్యానికి దైవ బలం తోడుగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం తిరుచానూరు పద్మావతిదేవి ని దర్శించుకున్నారు.

## తమిరిశలో వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమన్వయ సమావేశం

**-గ్రామ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం జగనన్న వెంట నడవాలని నిర్ణయం.**

**-పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు నిర్దేశం.**

**-బడుగు బలహీన వర్గాలను గాలికి వదిలేసిన కుటమి ప్రభుత్వం.**



నందివాడ, ఏప్రిల్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ):నందివాడ మండలం తమిరిస గ్రామంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.రాబోయే రోజుల్లో కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేయాలని, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన నవరత్నాలు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని సూచించారు.వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన తమిరిస టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ తోట నాగరాజుని రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడమే తమ ప్రథమ లక్ష్యమని, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, తమిరిస పంచాయతీలో వైఎస్ఆర్సిపి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై వైసిపి నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 'సూపర్ సిక్స్' హామీలతో పాటు ఇతర వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఆకర్షణీయమైన హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత వాటిని గాలికొదిలేశారని నాయకులు పేర్కొన్నారు.హామీల అమలుపై స్పష్టత లేకపోవడంతో రాష్ట్ర ప్రజలు తాము మోసపోయామని భావిస్తున్నారని, ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓట్ల కోసం అసాధ్యమైన హామీలు ఇచ్చి, ఇప్పుడు



ప్రజలకు ముఖం చాటేస్తున్నారని కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెపుతారన్నారు.అనంతరం గ్రామ అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తూ, ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవీ కాలాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన తప్పిట ధనలక్ష్మి సేవలను కొనియాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఆమెను మరియు ఆమె కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నందివాడ మండల అధ్యక్షుడు, ఎంపీపీ పేయ్యల ఆదాము, మాజీ సర్పంచ్లు, సాయిబాబు, ఇస్సాకు, విజయబాబు, సర్వేపల్లి నాగేశ్వరరావు, కుదరవల్లి ఎంపీటీసీ గుజ్జల లాజర్, తోట నాగరాజు, గుల్లపూడి చంద్రశేఖర్, కందుల నాగరాజు, చింతడి నాగరాజు, దేశిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఎస్కే బాజీ,గంటా శీను, కరీముల్లా, తప్పిటి సులేమాన్, మద్దాల బాబుజి, కర్రేటి శ్రీకృష్ణ యాదవ్, జాజుల వెంకటేశ్వరరావు, బట్టిపాటి శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మసిముక్కు నాగరాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

## పడమట అన్న క్యాంటీన్లో పేదలతో కలిసి చంద్రబాబు అల్పాహారం



విజయవాడ, ఏప్రిల్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు విజయవాడ పటమట అన్న క్యాంటీన్కు వచ్చారు. అన్న క్యాంటీన్లో పేదలకు చంద్రబాబు దంపతులు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అన్న క్యాంటీన్ల ఒక రోజు ఖర్చు రూ.76 లక్షలను నారా భువనేశ్వరి విరాళంగా ఇచ్చారు. విరాళం ద్వారా రాష్ట్రంలోని 269 అన్న క్యాంటీన్లలో నేడు ఉచితంగా ఆహారం అందిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని అన్న క్యాంటీన్లలో మూడుపూటలా నేడు అన్నదానం చేయనున్నారు. 'హ్యాపీ బర్త్ డే సీఎం సార్ అంటూ.. క్యాంటీన్ వద్ద ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిని సీఎం ఆత్మీయంగా పలకరించి అభివాదం చేశారు.

## గుడివాడ రైల్వే రిజర్వేషన్ సమయాలు మార్పు

**గుడివాడ, ఏప్రిల్ 20 ( అజయ్ నారగాని,- నేటి శుభోదయ) గుడివాడ రైల్వే స్టేషన్లో రిజర్వేషన్ సమయాలను మార్పు చేసినట్టు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ వేసవికాలంలో రిజర్వేషన్ చేయించుకునే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం రైల్వే టికెట్ కౌంటర్ యొక్క సమయంలో మార్పులు చేశామన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరలా సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రిజర్వేషన్ చేయించుకునే విధంగా మార్పు చేసినట్టు చెప్పారు. ప్రయాణికులు ఈ మార్పును గమనించాలని కోరారు.**

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




గుడివాడ, ఏప్రిల్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) :స్థానిక పామర్రు రోడ్డు కోతిబొమ్మ సెంటర్ వద్ద గల కీ. శే.డాక్టర్ త్రిపురనేని లక్ష్మీ పెరుమాళ్లు, వారి భార్య కీ.శే. ప్రభావతి, కీ.శే. చలసాని చౌదరి రాయన్ ల జ్ఞాపకార్థం డా. పిన్న మనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. 19వ తేదీ ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 35 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డా. ఫణీంద్ర (సీనియర్ రెసిడెంట్) డా. సుజాత, డా. శంకర్ రెడ్డి,పిఆర్ఓ చైతన్య, హాస్పిటల్ నర్సింగ్ స్టాఫ్, రోటరీ క్లబ్ అధ్యక్షులు యలమంచిలి నాగేశ్వరరావు, కార్యదర్శి గుళ్లపల్లి కిరణ్ బాబు,, అసిస్టెంట్ గవర్నర్ ముళ్లపూడి రమణమూర్తి పూర్వాధ్యక్షులు ఏ మారుతి కుమార్, డాక్టర్ సిహెచ్ సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## "హిందూ ధర్మ పరిరక్షణ దేశానికి శ్రీరామరక్ష ఎమ్మెల్యే బొలిశెట్టి"



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 21 (అవినాష్ మారంపూడి- నేటి శుభోదయ)::: హిందూ ధర్మ పరిరక్షణే దేశానికి శ్రీరామరక్ష అని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డ్, ఎన్ఎస్ రాజు టౌన్ షిప్ లోశ్రీ గాయత్రి అర్చక సంక్షేమ సంఘం భవనం, స్మార్త పాఠశాలను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల సంవత్సరాల పాటు విదేశీయుల దాడులతో హిందూధర్మానికి హాని జరిగిందని, స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా ఈ పరిస్థితి కొనసాగటం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని మతాలను గౌరవించాలని, స్వధర్మాన్ని కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు. మతం మారితే ఏదో కలిసి వస్తుందనే భ్రమలు వద్దన్నారు. ఏ మతమైనా మనం చేసే మంచి పనుల వల్లే ఉన్నత స్థితి వస్తుందని గ్రహించాలన్నారు. కర్మ సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరు విశ్వసించాలని అన్నారు.హిందూ ధర్మ పరిరక్షణలో బ్రాహ్మణులకు ప్రముఖ స్థానం ఉందని ప్రశంసించారు. హిందూ ధర్మంపై దాడి చేస్తే సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మల కార్పొరేషన్ చైర్మన్ బుజ్జి రాంప్రసాద్ అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షుడు సతీష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 'రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేస్తున్న నిరంతరం కృషి స్ఫూర్తిదాయకం

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్..**

**- విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి.,**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);రాజానగరం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న పట్టుదలతో, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అభివృద్ధి పనుల్లో వేగం పెంచారు. ఆయన ప్రత్యేక చొరవ మరియు నిరంతర కృషితో నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి పునాది పడింది.నన్నయ్య యూనివర్సిటీ వద్ద రూ. 2.66 కోట్లతో 33/11 కె.వి. సబ్‌స్టేషన్ స్థానిక అవసరాల దృష్ట్యా ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ చేతుల



మీద ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. 'బలరామకృష్ణ లాంటి ప్రజాప్రతినిధి ఉండటం రాజానగరం నియోజకవర్గం ప్రజల అదృష్టమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం కృషి చేస్తూ మంత్రులను కలుస్తూ.. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నారు..ఆయన చూపిస్తున్న పట్టుదలే ఈరోజు ఈ విద్యుత్ ప్రాజెక్టులు సాకారం కావడానికి కారణం.. అని కొనియాడారు.ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా రాజానగరాన్ని అన్ని రంగాల్లో నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పునఃరుద్ఘాటించారు. కేవలం విద్యుత్ మాత్రమే కాదు, రోడ్లు, సాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకై కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, అధికారులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ. పి.సెక్రటేరియట్ ఎంప్లాయిస్ మాజీ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి ఉద్యోగం నుంచి డిస్మిస్

**అమరావతి, ఏప్రిల్ 20 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఏపీ సెక్రెటరియేట్ ఎంప్లాయిస్ మాజీ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి ని ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది.గత ఎన్నికలలో వైసీపీకి ప్రచారం చేశాడన్న ఆరోపణలపై ఉద్యోగం నుంచి డిస్మిస్ చేసినట్టు పేర్కొన్నారు. ఈ మేరకు జిఓ ఎంఎస్ నెంబర్ 43 ద్వారా జిఎడి ఉత్తర్వులు ఇచ్చింది. ఉద్యోగం నుంచి శాశ్వతంగా డిస్మిస్ చేయడంతో రిటైర్మెంట్ బెన్ఫిట్ లు కూడా వెంకట్రామిరెడ్డి కోల్పోయినట్టు పేర్కొన్నారు. ఇదే ఆరోపణలపై ఇది వరకే రెండేళ్లుగాసస్పెన్షన్ లో ఉన్నట్టు తెలిపారు.**

# నిత్య శ్రామికుడు సీఎం చంద్రబాబు నాయుడు

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-76 కిలోల భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాము.**

**-పట్టణంలో కూటమి శ్రేణుల భారీ బైక్ ర్యాలీ**

**-అన్నా క్యాంటీన్లో ప్రజలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే.**

**-ప్రజల ఆశీస్సులు, భగవంతుని దీవెనలు నిరంతరం చంద్రబాబుపై ఉండాలి.**



గుడివాడ ఏప్రిల్ 20( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) నిత్య శ్రామికుడు సీఎం చంద్రబాబు కృషి ఫలితంగానే రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్ర పదాన దూసుకెళుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజలందరి తరపున సీఎం చంద్రబాబుకు ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు.గుడివాడ పట్టణంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నియోజకవర్గ పరిధిలో టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ప్రజా వేదిక (టిడిపి) కార్యాలయంలో జరిగిన వేడుకల్లో 76 కిలోల భారీ కట్ చేసిన ఎమ్మెల్యే రాము కూటమి శ్రేణులకు తినిపించారు. అనంతరం భారీ ర్యాలీగా పర్యటిస్తూ పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నెహ్రూ చౌక్ సెంటర్లో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మజ్జిగ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మార్కెట్ సెంటర్లో మిక్కిలినేని రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పేదలకు భోజనాన్ని వడ్డించారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా అన్న క్యాంటీన్ వద్ద, టిఎన్టియుసి ఆధ్వర్యంలో బస్టాండ్, మార్కెట్ సెంటర్లలో కేక్ కట్ చేసి అన్న క్యాంటీన్లో ప్రజలకు భోజనాన్ని వడ్డించిన ఎమ్మెల్యే రాము తో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్ వల్ల ఉపయోగాలను.... ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో పలుచోట్ల మజ్జిగ పంపి



కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో టిడిపి నాయకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాత ,నాకు దైవ సమానులైన సీఎం చంద్రబాబు ప్రజల ఆశీస్సులు, భగవంతుని దీవెనలతో నిండు నూరేళ్లు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా సంకల్పాన్ని విడవని చంద్రబాబు అంటే నాకు ఎంతో ఇష్టం అన్నారు.ప్రకృతి విపత్తులప్పుడు, కష్టాల్లో ఉన్న ప్రజలకు నేనున్నానని భరోసా కల్పించే చంద్రబాబు విజన్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమన్నారు. ఆయన కృషి ఫలితంగానే పేద కుటుంబంలో పుట్టిన నాలాంటి ఎందరో నేడు ఉన్నత స్థానాల్లో నిలిచామన్నారు.2047 కల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిలో భాగస్వామ్యం కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్న సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకరమైన హర్షం వ్యక్తం చేశారు. ఆయన సూచనలతోనే తాను బరువు తగ్గి మరింత ప్రజాసేవ చేయగలుగుతున్నానని, ఆయన నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.విధ్వంస పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి కల్పించిన చంద్రబాబు గొప్ప నాయకుడని కూటమి నాయకులు కొనియాడారు. రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం అతి త్వరలో పూర్తవుతుందని, చంద్రబాబు న్యాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం అవుతామని నాయకులు పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్,పొట్లూరి రవి,గుడివాడ టిడిపి అధ్యక్షుడు పండ్రాజు సాంబయ్య, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి ,నందివాడ మండల అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు పోలవరపు వెంకట్రావు,గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, కార్పొరేషన్ డైరెక్టర్లు సాయన పుష్పవతి,గోకవరపు సునీల్, మజ్జాడ నాగరాజు,సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, కొడాలి రామరాజు, చేకూరు జగన్మోహన్రావు, బిజెపి నాయకుడు అంగడాల సతీష్, టిడిపి నాయకులు ఆరెకపూడి రామశాస్త్రులు, ఉబ్బల వెంకటేశ్వరరావు, నేరుసు కాశి,రామిదేని వేణుబాబు, పోలాసి ఉమయ్య, గుడివాడ జోన్స్,ప్రభాకర్ రెడ్డి, గుత్తా చంటి, మరీదు రోహిణి, ఎక్కలి మణిదీప్,సయ్యద్ జబీన్,షేక్ జానీ, షేక్ ఇబ్రహీం,నిమ్మగడ్డ సత్యసాయి, పంచకర్ల మహేష్,సయ్యద్ గఫార్,కోల్లారెడ్డి అంజిరెడ్డి,సింగాల రాధాకృష్ణ,పిల్లా సాల్మన్ రాజు, అంగడాల వీర్రాజు, సింగవరపు ప్రభాకర్,కాకరాల సురేష్,రఫీ, కంచనపల్లి సుబ్రమణ్యం,పొట్లూరి కృష్ణారావు,దారపురెడ్డి మణిస్వరరావు, షేక్ సర్కార్ ,వేశపోగు ఇమ్మానుయేలు,గొర్ల శ్రీలక్ష్మి, యార్లగడ్డ సుధారాణి,కొల్లి రమ్య, పొట్లూరి కృష్ణారావు, అడుసుమిల్లి శ్రీనివాస్, వసంతవాడ దుర్గారావు,మాదాల సునీత,గోరిపర్తి సుబ్బారావు,కరె వెంకటగిరి, అట్లూరి స్వరూప్, తోట రాజశేఖర్,నిరంజన్,గోవాడ శివ, పైడిముక్కల వంశీ,రెడ్డి షణ్ముఖ ,వంగపండు ఆదినారాయణ, మెరుగుమాల బ్రహ్మయ్య, మల్లికా బేగం, ప్రశాంతి, జయశ్రీ, వేమూరి సుజాత, జనసేన నాయకులు వేమూరి త్రినాథ్, పదముల గంగాధర్, సుంకర వెంకట్, గుండు వెంకట్రావు , షేక్ మీరా షరీఫ్,తెలుగు మహిళలు, తెలుగు యువత, టిడిపి అనుబంధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు, పలువురు కూటమి నాయకులు, పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు



**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**-సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్ తో ఏపీకి పెట్టుబడుల వెల్లువ**

**-రాయలసీమ అభివృద్ధి చంద్రన్న వల్లే...**

**-వైసీపీ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు**

**-వైసీపీ బ్యాచ్ లా అవినీతి, అక్రమాలకు పాల్పడలేదు**

పెనుకొండ, ఏప్రిల్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) సీఎం చంద్రబాబునాయుడితోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని, తన విజనరీ నాయకత్వంతో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపుతున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. 76 ఏళ్ల నవ యువకుడిలా ఏపీ అభివృద్ధికి ఆయన రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు అంటేనే నిజాయితీకి, నిబద్ధతకు నిలువుటద్దమన్నారు. సీఎం చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలు శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గ కేంద్రంలో సోమవారం మంత్రి సవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కియా పరిశ్రమ ఎదుట 76 కేజీల కేక్ ను కట్ చేశారు. అంతకుముందు

పెద్ద చెరువు కట్ట ఆంజనేయస్వామి దేవాలయం ఎదుట 76 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, సీఎం చంద్రబాబుకు పెనుకొండ నియోజక వర్గ ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్ననాటి నుంచే సామాజిక సేవల పట్ల ఆసక్తి ఉండే చంద్రబాబునాయుడు రాజకీయ ప్రవేశం చేశారన్నారు. 1978లో చంద్రగిరి శాసనసభ నియోజకవర్గం నుంచి తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారని, తన 28వ ఏటే ఆనాటి ముఖ్యమంత్రి అంజయ్య మంత్రి వర్గంలో సాంకేతిక విద్య, సినిమాటోగ్రఫీ మంత్రిగా తనదైన ముద్ర వేశారన్నారు. అన్న ఎన్టీఆర్ టీడీపీని ప్రారంభిస్తే, క్షేత్రస్థాయిలోకి పార్టీని తీసుకెళ్లి బలోపేతం చేసిన ఘనంగా సీఎం చంద్రబాబుదేనన్నారు. నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. సీఎం చంద్రబాబు అంటేనే నీతి నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరన్నారు. సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్ తోనే ఏపీకి అత్యధిక పెట్టుబడులు, భారీ పరిశ్రమలు తరలొస్తున్నాయన్నారు. పెనుకొండలో అంతర్జాతీయ పరిశ్రమ కియా ను స్థాపించి, లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తూ,ఏపీని నెంబర్ వన్ తీర్చిదిద్దుతున్నారన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో సీఎం చంద్రబాబుదే ప్రధాన పాత్ర అని అన్నారు. ఒకవైపు రాయలసీమను సస్య శ్యామలం చేస్తూనే పారిశ్రామిక హబ్ గా, హార్టీకల్చర్ హబ్ గా, డ్రోన్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పనిచేయడం, ఆయన క్యాబినెట్ లో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం తన పూర్వ సుకృత మన్నారు.

### వైసీపీ బెదిరింపులకు భయపడం

జగన్, వైసీపీ బ్యాచ్ బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టం చేశారు. వాళ్లలాగ దోచుకోవడం, దాచుకోవడం, నేరాలకు పాల్పడడం తమకు చేతకాదన్నారు. తామెనాడూ అవినీతికి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. సీఎం చంద్రబాబు చూపిన మార్గంలో క్రమశిక్షణతో పయనిస్తూ, ప్రజాసేవకు అంకితమయ్యామన్నారు.



జగన్ కు, వైసీపీ బ్యాచ్ కు బెదిరింపులకు పాల్పడడం అలవాటుగా మారిందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తలను, కాంట్రాక్టర్లను, అధికారులను, చివరికి ప్రజలను కూడా బెదిరిస్తూ,



రాజకీయాలు చేస్తున్నారన్నారు. వారి బెదిరింపులకు ఎవరూ భయపడే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు.

### జగన్ చాప్టర్ క్లోజ్... మళ్లీ మళ్లీ చంద్రబాబే సీఎం

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్ అసమర్థ పాలనను చూసి, ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టిస్తూ, ఉపాధి కల్పిస్తూ సీఎం చంద్రబాబునాయుడు ఏపీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఎన్నికల హామీలను నెరవేరుస్తూ, సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రంతో పాటు తమ భవిష్యత్తు కూడా బాగుంటుందని ప్రజల అభిప్రాయమన్నారు. సీఎం చంద్రబాబునే మళ్లీ మళ్లీ సీఎంగా చేసుకుందామని ప్రజలు డిసైడయ్యారన్నారు. మరోసారి వైసీపీ అధికారంలోకి రావడం కల్ల అని మంత్రి సవిత స్పష్టం చేశారు.

### ఘనంగా చంద్రన్న జన్మదిన వేడుకలు

అంతకుముందు పెనుకొండ నియోజక వర్గంలో సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు మంత్రి సవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పెద్ద చెరువు కట్ట ఆంజనేయస్వామి దేవాలయం ఎదుట 76 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలనలో ఒడిదుడుకులు ఎదుర్కొనేలా సీఎం చంద్రబాబుకు శక్తినివ్వాలంటూ ఆంజనేయస్వామిని మంత్రి సవిత కోరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా కియా పరిశ్రమ వరకు వెళ్లారు. అక్కడ 76 కేజీల భారీ కేక్ ను కూటమి నాయకులు, కార్యకర్తలతో మంత్రి సవిత కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాజెక్టు పునర్విక' ప్రకటించిన మంత్రి లోకేశ్

**అరుదైన వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ఆసరా**

**-కేంద్రం సహకారం.. అంతర్జాతీయ భాగస్వామ్యానికి ప్రణాళికలు**

అమరావతి, ఏప్రిల్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) అరుదైన ప్రాణాంతక జన్యుసంబంధ వ్యాధులతో బాధపడుతున్న పునర్విక లాంటి చిన్నారులకు ఆసరాగా నిలిచేందుకు 'ప్రాజెక్టు పునర్విక'ను ప్రారంభిస్తున్నామని మంత్రి లోకేశ్ ప్రకటించారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్నవారికి బాసటగా నిలవడం, చికిత్స ఖర్చును తగ్గించడం, వ్యాధులకు ఔషధాలు దేశీయంగా తయారయ్యేలా చూడటం, బాధిత కుటుంబాలకు మద్దతుగా నిలిచేందుకు ఓ వ్యవస్థను నిర్మించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాలని వివరించారు. ఇందుకు కేంద్రంతో కలిసి పనిచేస్తామన్నారు. అంతర్జాతీయ ఔషధ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, వైద్యులు, దేశీయ ఫార్మా కంపెనీలతో సంప్రదింపులు జరిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆదివారం ఎక్స్ వేదికగా తెలిపారు. "అరుదైన స్పైనల్ మస్క్యులర్ ఆట్రోఫీ (ఎస్ఎంఏ టైప్-1) వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్విక చికిత్సకు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ అవసరమని తెలిసినప్పుడు విస్తుపోయాను. ఆ చిన్నారికి నేనెలా సాయం చేయగలనని ఆలోచించాను.నా సహాయం



కేవలం ఒక బిడ్డకే పరిమితం కాకూడదని భావించాను. ఔషధం తయారీ, ధర, దేశానికి తీసుకురావడం తదితర అంశాల్ని పర్యవేక్షించాను.అనంతపురానికి చెందిన డాక్టర్ రమేశ్ కోనకి లాంటి ప్రముఖ వైద్యులతో మాట్లాడాను. అరుదైన వ్యాధుల గురించి ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. చికిత్సలు అందుబాటులో ఉన్నా.. అందుకు రూ.కోట్లు ఖర్చువుతుందని తెలిసి ఆశ్చర్యపోయానని, అప్పుడే ఇలాంటివారిని ఆదుకోవడానికి ఒక ప్రాజెక్టు చేపట్టాలనే ఆలోచన వచ్చింది' అని నారా లోకేశ్ తెలిపారు.

### మిగతా పిల్లల పరిస్థితేంటి

"పునర్వికకు ఇంజెక్షన్ ఇస్తున్నప్పుడు కలిగిన భావోద్వేగాన్ని నా జీవితంలో మర్చిపోలేను. ఆ చిరుప్రాణాన్ని కాపాడేందుకు జరిగిన పోరాటం నన్ను కదిలించింది. ఇది ఒక వార్తగా కాక కోట్ల మందిలో ఓ భావోద్వేగాన్ని రగిలించింది. దేశవ్యాప్తంగా ప్రజలు మద్దతుగా నిలిచారు. విరాళాలిచ్చారు. ఆ చిన్నారి అదృష్టవంతురాలు. కానీ మిగతా వారి పరిస్థితేంటి? అందుకే ప్రాజెక్టు పునర్విక పేరుతో ఒక అడుగు ముందుకు వేస్తున్నాను" అని లోకేశ్ తెలిపారు. "పునర్వికకు జీవితంలో రెండో అవకాశం లభించింది. అరుదైన వ్యాధులతో బాధపడుతున్న మరెందరికో ఈ అవకాశం దక్కేలా చూడాలి. ఒక బిడ్డ భవిష్యత్తు వారి తల్లిదండ్రుల ఆర్థిక స్తోమతపై ఆధారపడకూడదు. మనం కలిసి దీన్ని సాధించగలం సాధిస్తాం కూడా" అని లోకేశ్ పేర్కొన్నారు.

## “ వార్డులలోని ప్రభుత్వ బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు“



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 21(అవినాష్ మారంపూడి- నేటి శుభోదయం)::: తాడేపల్లిగూడెం పట్టణంలోని 8 ,14,24 వ వార్డులలోని ఉన్న ప్రభుత్వ వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమ హాస్టల్‌ను మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. యేసుబాబు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ హాస్టల్ ఆవరణ, వంటశాల, విద్యార్థుల వసతి గదులు, మరుగుదొడ్లు మరియు త్రాగునీటి సౌకర్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత పాటిస్తున్న తీరుపై హాస్టల్ వార్డెన్, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని, త్రాగునీటి శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు పోస తప్పకుండా పాటించాలని ఆయన అన్నారు.విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటు రాకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.ఈ తనిఖీలో మున్సిపల్ అధికారులు, హాస్టల్ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బొబ్బిల్లంకలో ఘనంగా
## శ్రీ విజయదుర్గ అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామం ప్రభాకర్ నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ విజయదుర్గ అమ్మవారి విగ్రహ పునః నిర్మాణ ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, ఆదివారం అగ్నిహోమం వంటి విశేష పూజలు నిర్వహించారు. నేడు సోమవారం ఉదయం 10.56 నిమిషాలకు మిథున లగ్నమందు అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పూర్తయింది. ఈ సందర్భంగా శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో బొబ్బిల్లంక గ్రామస్తులు, భక్తజనం మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక పూజలు



విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఈ.ఓ సీనా నాయక్ ఆధ్వర్యంలో సోమవారం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దంపతులకు అమ్మవారి ఆశీస్సులు మెండుగా లభించాలని, వారు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి రాష్ట్ర అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని కాంక్షిస్తూ ఆలయ వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనం చేశారు. ముఖ్యమంత్రి తరపున ఆలయ ఈ.ఓ సీనా నాయక్ పూజలు నిర్వహించి, అనంతరం సీ.ఎం కు అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. వేద పండితులు మంత్రపుష్పంతో సీ.ఎం కు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఈ.ఓ మాట్లాడుతూ “రాష్ట్ర ముఖ్యమంత్రి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, కనకదుర్గమ్మ తల్లి దయతో రాష్ట్ర ప్రజలందరికీ వారు సుపరిపాలన అందించాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేశాం“ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వైదిక కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని
## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ మహాలక్ష్మి యాగం



విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- ప్రజలందరికీ లక్ష్మీ కటాక్షం కలగాలని కోరుకుంటూ ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో అక్షయ తృతీయ పురస్కరించుకుని “శ్రీ మహాలక్ష్మి యాగం“ వైభవోపేతంగా నిర్వహించబడింది. ఈ శుభ దినాన అమ్మవారిని మహాలక్ష్మి రూపంలో స్మరిస్తూ చేసిన ఈ హోమం భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది.ఆలయ ఈ.ఓ శీనా నాయక్ వేద పండితులు, వైదిక కమిటీతో కలిసి ఈ యజ్ఞంలో పాల్గొన్నారు. లోకమంతా సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంట్లో అక్షయమైన సంపదలు వర్ధిల్లాలని సంకల్పం చెప్పుకుని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. శాంతి మంత్రాలు, వేద ఘోషతో ఇంద్రకీలాద్రి ప్రాంగణం మారుమోగింది.

## శ్రీ కనకదుర్గమ్మ వారి దేవస్థానంలో నిత్యాన్నధాన పథకానికి విరాళం అందజేత



**విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలోని నిత్యాన్నధాన పథకానికి హైదరాబాద్ కు చెందిన కొండూరు సమన్విత, వారి కుటుంబ సభ్యులు రూ. 1,01,116/- డీ.డీని విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.**

# సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు, నేటి శుభోదయ ::: కొద్ది రోజుల విరామం తర్వాత ఏలూరు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఏలూరు పార్లమెంట్ పరిధిలో సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా ముందుగా ఉదయం తన నివాసం వద్ద పార్టీ కార్యకర్తలు తీసుకువచ్చిన కేక్ కట్ చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, అనంతరం ఏలూరు టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి కట్ చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉదయం 11.30 సమయంలో తన క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేక్ కట్ చేసి, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

**- సిఎం ఆర్ ఎఫ్‌జ చెక్కుల పంపిణీ**

ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలలో పాల్గొన్న అనంతరం వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న 60 మంది లబ్ధిదారులకు సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. రూ. 64 లక్షల విలువైన సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ



చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. మధ్యాహ్నం 12.30 సమయంలో ఏలూరు కలెక్టరేట్ వద్ద అన్నా క్యాంటీన్ కు చేరుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. భోజనానికి వచ్చిన ప్రజలకు స్వయంగా వడ్డించిన ఎంపీ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

**- మద్దిలో ప్రత్యేక పూజలు**

సోమవారం మధ్యాహ్నం మద్ది ఆంజనేయస్వామి క్షేత్రాన్ని సందర్శించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి భక్తులను పలకరించిన ఎంపీ మనస్ఫూర్తిగా నమ్మి కొలిస్తే కోరిన కోరికలు తీర్చే మద్ది క్షేత్రంపై తనకు అపార విశ్వాసం ఉన్నదని, తరచుగా ఈ క్షేత్రాన్ని దర్శించడం తనకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుందని తెలిపారు.



# హ్యాపీ బర్త్ డే సీఎం చంద్రబాబు సార్

**- స్వర్ణాంధ్ర సాధకుడు, నిత్య ప్రజా సేవకుడు చంద్రబాబు**
**- నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా**
**- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**
**- కేరళ పర్యటంలో సీఎం చంద్రబాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు పల్లె కుటుంబ సభ్యులు**




కొత్త చెరువు, పుట్టపర్తి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు . ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచన మేరకు కొత్త చెరువు,పుట్టపర్తి లో టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన వేడుకలకు మాజీ మంత్రి డాక్టర్ ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా కొత్త చెరువు లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యకర్తలు అభిమానులు మధ్య సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టి సీఎంకు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు.పుట్టపర్తి టీడీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ “స్వర్ణాంధ్ర సాధకుడు, నిత్య ప్రజా సేవకుడు అయిన చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు.అని అభివర్ణించారు. చంద్రబాబు దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం వల్లే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని,మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడిగా ఆయన మరింత కాలం సేవలందించాలని ఆకాంక్షించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుటుంబ సభ్యులు కేరళ పర్యటనలో ఉండడంతో అక్కడే సీఎం బర్తడే వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి మున్సిపాలిటీలో ఎనుముల పల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు,వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు, పండ్లు,బ్రెడ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. గణేష్ సర్కిల్ లో ఉన్న అన్న క్యాంటీన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని సేవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ,టీడీపీ కన్వీనర్ బోయ రామాంజనేయులు, విజయ్ కుమార్,వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ,సాలెక్క గారి శ్రీనివాసులు, కాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ , కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, హర్షా,రామ్ ,లక్ష్మణ్ ,రత్నప్ప చౌదరి,గంగాధర్ నాయుడు,ఊరు వాకిలి సురేష్, శ్రీరామ్ రెడ్డి, బెస్త చలపతి, మహమ్మద్ రఫీ , టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మయ్య ,శ్రీరామ్ నాయక్ ,పుల్లప్ప ,అంబులెన్స్ రమేష్, సురేష్ చౌదరి ,కృష్ణప్రసాద్ , మల్లి రెడ్డి ,గంగాధర్ ,నాగరాజు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కటింగ్ చేసి, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## మహాత్మ బసవేశ్వర జయంతి సందర్భంగా ఘన నివాళులు



విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా అదనపు కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్రరావు మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ ఏ. రవీంద్రరావు మాట్లాడుతూ భారతీయ తత్వవేత్త, కవి, లింగాయత సామాజిక సంస్కర్త అని, ఆయన శివుడిని కేంద్రంగా చేసుకున్న భక్తి ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని, కళ్యాణి చాళుక్యులు మరియు కలచూరి వంశాల పాలన కాలంలో జీవించారని, బసవేశ్వర తన కవిత్వం ద్వారా సామాజిక చైతన్యాన్ని వ్యాప్తి చేశారని, లింగభేదం, సామాజిక వివక్ష, మూఢనమ్మకాలు, ఆచారాలను తిరస్కరించారని అన్నారు. భావితరాలకు మహాత్మా బసవేశ్వర జీవితం ఆదర్శనీయమని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబంలో ఇటువంటి మహనీయుల గురించి తమ పిల్లలకు తెలిపి వారికి చైతన్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గోపాల కృష్ణ, ప్రభాకర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, డిఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్, బయాలజిస్ట్ కామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం అందించాలి




విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఏ. రవీంద్రరావు అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ ఏ. రవీంద్రరావు మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి ఫిర్యాదును అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని అందించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే సమస్యను వారు ఎలా పరిష్కరిస్తున్నారు వంటి అంశాలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని, సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాన్ని అందించాలని అన్నారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలు మొత్తం 15 ఫిర్యాదులు అందగా అందులో పట్టిన ప్రణాళిక సంబంధించినవి 3, ప్రజారోగ్యం 4, ఇంజనీరింగ్ 3, రెవెన్యూ విభాగం 4, ఎస్టేట్ 1.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, బయాలజిస్ట్ కామేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గోపాల కృష్ణ, ప్రభాకర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, డిఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రులకు కష్టాల్లో గుర్తొచ్చే నాయకుడు చంద్రబాబు: గద్దె అనురాధ



విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- ఇంట్లో కష్టం వస్తే దేవుడు ఎలా గుర్తుకు వస్తారో రాష్ట్ర ప్రజలుకు ఇబ్బందులు, కష్టాలు వచ్చిన ప్రతిసారి కూడా గుర్తుకువచ్చే నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు విజయవాడ ఆటోనగర్ లోని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు గద్దె అనురాధ, ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎమ్. ఎస్. బేగ్ కేకు కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో హైదరాబాద్ నగరాన్ని ఒక ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దారని, అలాగే నూతన రాజధాని అమరావతి నిర్మాణంలో ఆయన కృషి వెలకట్టలేనిదన్నారు. అన్న క్యాంటీన్లు ద్వార పేదలకు కేవలం 5 రూపాయలకే భోజనం అందిస్తున్న గొప్ప వ్యక్తి చంద్రబాబు అన్నారు. చంద్రబాబు కృషికి తోడుగా సోమవారం నారా భువనేశ్వరి అన్న కాంటీన్లకు రూ.76 లక్షలు అందజేసి, రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్నా కాంటీన్లలో నేడు ఉచితంగా భోజనాన్ని అందించే ఏర్పాటు చేశారని తెలిపారు. వృద్ధులకు, దివ్యాంగులకు పెన్షన్లను పెంచి వారింట్లో పెద్ద కొడుకుగా చంద్రబాబు ఉన్నారన్నారు. తల్లికి వందనం ద్వార విద్యార్థులను చదివించుకునే తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలుకు ఇబ్బందులు, కష్టాలు వచ్చినప్పుడే చంద్రబాబు గొప్పతనం తెలుస్తుందని, తదుపరి జరిగే ఎన్నికల్లో వారి కష్టాలను తీర్చేందుకు చంద్రబాబును అధికారంలోకి తెచ్చుకోవడం అలవాటుగా మారిందన్నారు. కానీ చంద్రబాబు పాలన నిరంతరం కొనసాగితే అసలు కష్టాలే రావని ఇప్పటికీ రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్థమైందని ఆ దిశగా ఆయన పాలనను మరో 10 ఏళ్ళు కొనసాగించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అందరి దేవుళ్ళ దీవెనలు చంద్రబాబుకు ఉండాలని, తద్వారా రాష్ట్రానికి మరిన్ని సేవలు చంద్రబాబు అందించాలని గద్దె అనురాధ ఆకాంక్షించారు.టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు మాట్లాడుతూ ఎన్.టి. రామారావు తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని, వారిని ఆదర్శంగా తీసుకుని చంద్రబాబు నాయుడు గారు ముందుకు సాగారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఒక విజనరీ లీడర్గా అభివర్ణిస్తూ, తెలుగు వారు సాఫ్ట్‌వేర్ మరియు ఇతర రంగాల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి చంద్రబాబే కారణమని అన్నారు. భారతదేశంలో మరెక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలు (పెన్షన్లు) అమలు చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎమ్. ఎస్. బేగ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర రాష్ట్ర నిర్మాతగా, అమరావతి రూపశిల్పిగా కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధికి మూలపురుషుడని, యువతకు భవిష్యత్తుపై భరోసా ఇచ్చే స్ఫూర్తిప్రదాత అని ప్రశంసించారు. తెలుగు వారికి నేడు ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న గుర్తింపు కేవలం చంద్రబాబు నాయుడు కృషి వల్లనే సాధ్యమైందని పేర్కొన్నారు. నేటి ప్రపంచం రేపు ఏమి ఆలోచిస్తుందో, చంద్రబాబు నాయుడు ఈరోజే దాని గురించి ఆలోచిస్తారు“ అనే నానుడిని ప్రస్తావిస్తూ ఆయన దూరదృష్టిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, జిల్లా పార్టీ కార్యాదర్శులు పజ్జూరు రవికుమార్, మొహ్మద్ జైనుల్ అబిద్దీన్, పెనుగొండ శ్రీనివాస్, నాయకులు షేక్ ఫైజాన్, సారేపల్లి రాధాకృష్ణ, పామర్తి కిషోర్ బాబు, కోడూరు ఆంజనేయవాసు, దేవరపల్లి ఆంజనేయులు, పాలడుగు దుర్గాప్రసాద్, వాకా వెంకటేశ్వరరావు గౌడ్, కనకారావు, అజీజ్, పర్వతనేని రత్నశ్రీ, రేపాకుల శ్రీనివాస్, వల్లూరు సాంబశివరావు, యార్లగడ్డ రమేష్, గుమ్మడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డిని కలిసిన మైనార్టీ సెల్ కార్యదర్శి తోహిద్



పులిచెర్ల, ఏప్రిల్ 20,(నేటి శుభోదయ) :తిరుపతిలో మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సోమవారం జిల్లా వైసీపీ మైనార్టీ సెల్ కార్యదర్శిగా నియమితులైన తోహిద్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు.తనపై అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని కార్యదర్శి తోహిద్ హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే కూడా అభినందనలు తెలియజేస్తూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ నాగరాజు ప్రసాద్, నాయకులు జాఫర్ హుస్సేన్, లక్ష్మీపతి, శ్రీనివాసులు రెడ్డి, కలాం, అబ్దుల్లా, ముని రాజా, శివ,ఇతర నాయకులు, కార్యకర్తలు మరియు మైనారిటీ వింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## నిత్య శ్రామికుడు ముఖ్యమంత్రి

### నారా చంద్రబాబునాయుడు ఉచిత నేత్ర వైద్య శిబిరంలో ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- రాష్ట్ర అభివృద్ధి కోసం పాటు పడుతున్న నిత్య శ్రామికుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ఉదయం తూర్పులోని 3వ డివిజన్ రామచంద్ర నగర్ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ ప్రవీణ సేఫ్ విజన్ ఆసుపత్రి డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుకు ఉన్న పాలనానుభవనం, సమర్థత వల్లనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షోభంలోకి వెళ్ళిన రాష్ట్రం, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత సంక్షేమం వైపునకు అడుగులు వేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతిని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్రంగా కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరతంతరం కష్టపడే శ్రామికుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఎమ్మెల్యే గద్దె హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రాభివృద్ధిని మరింత వేగంగా, సమర్థమంతంగా నడిపించే శక్తి ఆ భగవంతుడు వారికి ప్రసాదించాలని కోరుకున్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఇక్కడ ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తూమాటి ప్రేమ్‌నాథ్, గద్దె రమేష్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, పేరేపి ఈశ్వర్, గుత్తికొండ కృష్ణమోహన్, దాడి సుబ్బారావు, గొల్లపల్లి నారాయణరావు, బండి సాయి కోమలి, రాజనాల సురేష్, రాగాని సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి, పోలవరం పూర్తి చేసే శక్తి చంద్రబాబుకే ఉంది: ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతితో పాటుగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే శక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే ఉందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పులోని ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా సోమవారం ఉదయం జరిగాయి. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరయ్యారు. సీనియర్ పార్టీ నాయకులు ఇబ్రహీంగారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ, తెలుగు వారి కీర్తి ప్రపంచవ్యాప్తంగా వెలుగొందేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ నెలలో దేశంలోనే అత్యంత ప్రతిష్ట కలిగిన వారు పుట్టారని చెప్పారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏప్రిల్ నెలలోనే పుట్టారని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజనరీ ఉన్న నాయకుడని పేర్కొన్నారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతితో పాటుగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడమే కాకుండా వంద సంవత్సరాలకు మించి జీవించాలని గద్దె రామమోహన్ ఆశించారు. అనేక విజయాలు సాధించిన మహానీయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆ దేవుడి సహాయంతోపాటుగా కేంద్ర ప్రభుత్వ సహాయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే గద్దె కోరారు. ఈ కార్యక్రమంలో పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, కాలీక్, అబ్దుల్ కరీమ్, షేక్ మస్తాన్, మోటూరి బుచ్చిబాబు, నారాయణ, దాసరి గాబ్రియేల్, మాదాల రాజ్యలక్ష్మి, దోమకొండ రవి, రత్నశ్రీ, గుండు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## 76 చిత్రపటాలతో ప్రత్యేక ఆర్ట్ ఎగ్జిబిషన్, చంద్రబాబు జీవిత ప్రయాణాన్ని ప్రతిబింబించిన చిత్రాలు, చిత్రకారులకు బొండా ఉమా సన్మానం



విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- అజిత్ సింగ్ నగర్‌లోని సెంట్రల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ చీణూ కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం సందర్భంగా కేక్ కట్ చేయడం, నాయకుడిపై అభిమానాన్ని వ్యక్తపరచడం జరిగింది, కార్యకర్తలు "జై చంద్రబాబు", "అభివృద్ధి నాయకుడు చంద్రబాబు" వంటి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం ప్రముఖ చిత్రకారులు, కళారత్న అవార్డు గ్రహీత గొడ్డేటి బాలకృష్ణ (బాలు ఆర్టిస్ట్), జి.ఎన్. సాయి శ్రీ సంయుక్తంగా రూపొందించిన 76 చిత్రపటాలతో కూడిన ప్రత్యేక ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో శ్రీ చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానం, అభివృద్ధి దిశగా ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలు, ప్రజాసేవలో ఆయన పాత్ర, రాష్ట్రానికి అందించిన సేవలు కళాత్మకంగా చిత్రీకరించబడ్డాయి.ప్రతి చిత్రపటం ఆయన జీవితంలోని ఒక ముఖ్య ఘట్టాన్ని ప్రతిబింబిస్తూ సందర్శకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా యువత ఈ ప్రదర్శనను ఆసక్తిగా వీక్షిస్తూ, నాయకుడి విజన్, కృషిపై మరింత అవగాహన పొందారు.ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ ఇటువంటి ఆర్ట్ ఎగ్జిబిషన్లు నాయకుల జీవిత గాధలను కొత్త తరాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు, కళాకారుల ప్రతిభను కొనియాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల ఆలోచనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ ప్రత్యేక ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను విజయవంతంగా నిర్వహించిన కళాకారులను ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు, కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఈ ప్రదర్శనను విశేషంగా అభినందించారు.

## రాష్ట్రఅభివృద్ధి ప్రజల సంక్షేమానికి ఆనవాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..

### జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి!.. జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..



వి.ఆర్.పురం ఏప్రిల్ 20(నేటి శుభోదయ ప్రతినిధి)రాష్ట్ర అభివృద్ధికి,ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విజన్ ఉన్ననేతని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి, జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, స్పష్టం చేశారు.సోమవారం,తె.దే.పా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలుతెలిపి కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు.ఈసందర్భంగా,వారు మాట్లాడుతూ ప్రజలఆకాంక్షలు,ఆలోచనలకు అనుగుణంగా సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగేలా విద్యా, వైద్యం,పారిశ్రామిక అభివృద్ధి, లక్ష్యంగా పని చేస్తూ,సైబరాబాద్ సాంకేతికతలో ప్రపంచస్థాయి గుర్తింపు,అమరావతి రైతుల త్యాగాలకు గుర్తింపుగా అమరావతి శాశ్వతరాజధానికి చట్టబద్ధత,పోలవరంనిర్మాణం,కార్మికుల కుటుంబాల రక్షణకొరకు విశాఖఉక్కుపరిశ్రమ పటిష్టత అనేక అంశాలలో ఆంధ్రరాష్ట్ర ప్రజలకు అండగా ఉండే 76 సంవత్సరాల నవయువకులు దేశంలోనే గొప్పనాయకుడు తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని,వారన్నారు. తె.దే.పా వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాల సాధనకోసం నిరంతరం శ్రమిస్తూ,సాంకేతిక పరిజ్ఞానంతో దేశవిదేశాల్లో ఆంధ్రప్రదేశ్ యువత ఉపాధి అవకాశాలు పొందేలా చేసిన కృషీవలుడు నారా చంద్రబాబు నాయుడు,అని వారు వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకువస్తూ పారిశ్రామిక అభివృద్ధిద్వారా ఆర్థిక అభివృద్ధికి అడుగులు వేస్తూ విజన్ 2027 ద్వారా దేశంలో ప్రత్యేక గుర్తింపు ఉండేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు,అడుగు జాడల్లో నడవడం అదృష్టంగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. కార్యకర్తలకు, అభిమానులకు,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు,ప్రధాన కార్యదర్శి పాయం రామారావు,నియోజకవర్గ వాణిజ్య విభాగం ఇంచార్జ్ బీరక సూర్య ప్రకాష్ రావు, ఎస్.టి సెల్ నాయకులు సవలం రాజేంద్రప్రసాద్,మైనారిటీ నాయకులు పులి సాహెబ్, బి.జె.పి నాయకులు రాంబాబు, కోట్ల శ్రీనివాసరావు, ఎం.పి.టి.సి వెంకటేశ్వర రెడ్డి, జనసేనపార్టీ నాయకులు బాగుల అంజన్ రావు,యూత్ నాయకులు ముంజపు పవన్ కళ్యాణ్, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు మోదుగు వెంకన్న,తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ ఆధ్వర్యంలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

### - భక్తులు, యాత్రికులు, అర్చకులకు ఓ.ఆర్.ఎస్. టీన్లు పంపిణీ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని కోరుకొండ మండల కేంద్రంలో వేడుకలు అంబరాన్నంటాయి. సోమవారం స్థానిక ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో సాగాలని కోరుకుంటూ స్వామివారికి అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా పెందుర్తి అభిరామ్ మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే ధీశాలి చంద్రబాబు నాయుడు. ఆయన దార్శనికత వల్లే నేడు ఏపీ ఐటీ రంగంలో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. మళ్ళీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఒక్క ఆయనకే ఉంది. యువతకు మార్గదర్శిగా నిలుస్తున్న మా నాయకుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆ నరసింహస్వామిని వేడుకున్నామని అభిరామ్ పేర్కొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు, కార్యకర్తలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మింగి లక్ష్మీనారాయణ, కోరుకొండ మండల టీడీపీ ముఖ్య నాయకులు, పెందుర్తి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యమే ప్రాధాన్యత!

### వడ్డిగూడెం పాఠశాలలో తాగునీటి సమస్యపై!..

### ఎం.పి.పి,కారం లక్ష్మీకివినతి



వి ఆర్ పురం, ఏప్రిల్ 20(నేటి శుభోదయ) పాఠశాలలో విద్యార్థులచదువు ఎంత ముఖ్యమో,వారి ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని,ముఖ్యంగా వేసవితీవ్రత దృష్ట్యా ప్రతి పాఠశాలలో రక్షిత తాగునీటి సదుపాయం ఉండాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఎం.పి.పి,కారం లక్ష్మీ,పేర్కొన్నారు. సోమవారం,వరరామచంద్రాపురంమండలంలోని వడ్డిగూడెం పాఠశాలను ఎం.పి.పి, తోపాటు సి.పి.ఎం,పార్టీ బృందం సందర్శించింది.తాగునీటి కోసం విద్యార్థులఅవస్థలు గతంలోపాఠశాలలో ఉన్నబోరు మోటారు,గోదావరి వరదలు వచ్చినప్పుడు కరెంటు లేనప్పుడు విద్యార్థులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎం.పి.పి,సి.పి.ఎం,పార్టీ, బృందం దృష్టికి తీసుకొచ్చారు.పాఠశాలలో నీటిసౌకర్యం లేక మధ్యాహ్న భోజనానికి, తాగునీటికి బయట నుంచి తెచ్చుకోవాల్సి వస్తోంది.వేసవి కాలం కావడంతో నీటిఅవసరం పెరిగిందని, వెంటనే పరిష్కారం చూపాలని వారు కోరారు.విద్యార్థులవినతిపై స్పందించిన ఎం.పీ.పీ,పాఠశాలలో నూతనబోరు ఏర్పాటు చేసేందుకు తక్షణచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.విద్యార్థుల ఆరోగ్యం విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని,వరదలవల్ల కలిగిన నష్టాన్ని పూడ్చి,యుద్ధ ప్రాతిపదికన పాఠశాలకు తాగునీటి సౌకర్యం కల్పిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధి ఎంపీటీసీ పూనం. ప్రదీప్ కుమార్ సీపీఎం జిల్లా వర్గ సభ్యులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు సత్తిబాబు కారం సుందరయ్య మండలనాయకులు, కమ్మ చిచ్చు సత్యనారాయణ,పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.అధికారులు వెంటనే స్పందించి తమకష్టాలను తీర్చాలని విద్యార్థులు ఆశిస్తున్నారు.



## భవితరాల బంగారు భవిష్యత్తు కోసం పాటుపడే నాయకుడు చంద్రబాబు

చల్లా నాగరాజు



గార్లదిన్నె, నేటి శుభోదయ ::: తరతరాల పాటు గుర్తించుకునే గొప్ప నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని చల్లా నాగరాజు పేర్కొన్నారు . సీఎం చంద్రబాబు 76వ జన్మదిన వేడుకల్ని గార్లదిన్నెలో మర్తాడు మాజీ ఉప సర్పంచ్ చల్లా నాగరాజు చీనే కూలీల తో జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మర్తాడు మాజీ ఉపసర్పంచ్ చల్లా నాగరాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుజాతికి ప్రపంచ ఖ్యాతి తీసుకువస్తే, చంద్రబాబునాయుడు తెలుగువారి ప్రతిభను ప్రపంచ నలుమూలలకు పరిచయం చేసారు. ప్రపంచ పటంలో తెలుగు నేలకు ఒక గుర్తింపునిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు చేతులా ప్రజలకు అందించారు. విద్యుత్, ఆర్థిక సంస్కరణలతో దేశానికే దిశానిర్దేశం చేసారు. చంద్రబాబు పాలన అంటే పరిశ్రమలు పరుగెత్తుకుంటూ వస్తాయి. బాబుతోనే జాబుఅన్నది యువత నమ్మకం. సంపద సృష్టి అన్న దాన్ని పాలనలో ప్రవేశపెట్టిన మేధావి చంద్రబాబునాయుడు.తెలుగుదేశం పార్టీ అధినేతగా దేశ రాజకీయాల్లో చంద్రబాబునాయుడు పోషించిన పాత్ర దేశ చరిత్రలో ముఖ్య అధ్యాయం అని చెప్పవచ్చు. రెండు కేంద్ర ప్రభుత్వాల ఏర్పాటులో, ముగ్గురు ప్రధానుల ఎంపికలో, ఇద్దరు రాష్ట్రపతుల ఎంపికలో చంద్రబాబు పాత్ర అత్యంత కీలకంగా నిలిచింది. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజానాయకులలో 'ది బాస్' అంటే చంద్రబాబునాయుడే రాజకీయాల్లో అనుభవం, పరిపాలనలో దూరదృష్టి, అభివృద్ధిపై కట్టుబాటు ఇవన్నీ కలిపి నారా చంద్రబాబు నాయుడు ని ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయి. బాబు సారధ్యంలో రాష్ట్రం మరింత బలమైన ఆర్థిక పారిశ్రామిక శక్తిగా తయారు కాబోతుందని మర్తాడు మాజీ ఉపసర్పంచ్ చల్లా నాగరాజ అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తాయి రైతు కార్మికులు పాల్గొన్నారు .



## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్



విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి ఫైర్ సేఫ్టీ వీక్ లో భాగంగా సోమవారం ఉదయం ట్రెండ్ సెట్ మాల్ లో అగ్ని ప్రమాదాలను ఎలా నిరోధించాలి అనే అంశం పై మోక్ డ్రిల్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి, అగ్ని ప్రమాదం సంభవిస్తే రూమ్లో పొగ మొత్తం ఉన్నప్పుడు నేల మీద పాకుతూ ఎలా బయటికి రావాలి, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ సిబ్బంది ఎలా కాపాడతారు. అంబులెన్స్ వెళ్లడానికి దారి ఎలా ఉండాలి, వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నార్త్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు, సౌత్ అడిషనల్ డైరెక్టర్ జ్ఞాన సుందరం, టశీ లు శంకర్ రావు, మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, ఆటోనగర్ ఫైర్ ఆఫీసర్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సెంట్రల్ లో పలు చోట్ల ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సారథి, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నవ్యాంధ్ర నిర్మాణ ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలను సోమవారం సెంట్రల్ లోని 21 డివిజన్లలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరై, చీణూ కూటమి శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి, పేద ప్రజలకు ఫ్రూట్స్, మిఠాయిలు పంపిణీ చేసారు. మహిళలకు చీరల పంపిణీ, మధ్యాహ్న అన్నదాన కార్యక్రమం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాలను బొండా ఉమా ప్రారంభించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా సేవలందించి దశాబ్దాలుగా ప్రజలకు అంకితభావంతో పనిచేస్తున్న మహానేతగా నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న దూరదృష్టి గల నాయకుడిగా ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని,ఆయనకు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని, భగవంతుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు, ఈ జన్మదినోత్సవ సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గంలోని అన్నా క్యాంటీన్ లలో ఉచిత బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, మజ్జిగ పంపిణీ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి సతీమణి సహకారంతో రాష్ట్రంలోని అన్నా క్యాంటీన్ల లకు 76 లక్షల విరాళంతో ఈ కార్యక్రమాలు మరింత వైభవంగా నిర్వహించబడినట్లు,ప్రజల ఆశీస్సులతో, దేవుడి కృపతో నారా చంద్రబాబు నాయుడు మరెన్నో సంవత్సరాలు ఆరోగ్యంగా, ఆనందంగా ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటూ, సెంట్రల్ నియోజకవర్గం తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సెంట్రల్ లోని పలు అన్న క్యాంటీన్ లలో ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో అన్న క్యాంటీన్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు ప్రజలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, బొండా సిద్దార్ధ పాల్గొని చీణూ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు సీఎం సేవలను స్మరించుకుంటూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా సిద్దార్ధ మాట్లాడుతూ "పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ వంటి అద్భుత సంక్షేమ పథకాలు సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సేవా తత్వానికి ప్రతీకలు, సమాజంలోని అణగారిన వర్గాల పట్ల ఆయనకు ఉన్న అంకితభావం వల్లే ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన చేస్తున్న కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శం" అని పేర్కొన్నారు. సీఎం జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో భోజనాల కోసం నారా భువనేశ్వరి 76 లక్షలు విరాళంగా అందించడం ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. "ఇది కేవలం విరాళం మాత్రమే కాదు, సమాజం పట్ల ఉన్న సేవాభావానికి నిదర్శనం" అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో వేగంగా నడిపిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమంలో పాల్గొన్న వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పి-4, అన్నాక్యాంటీన్ నిర్వహణకు రూ.10 లక్షల చెక్కును కలెక్టర్ కు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- సీఎం చంద్రబాబు ఆలోచనల్లో నుంచి ఉద్భవించిన రెండు పథకాల అమలుకు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు రూ.10 లక్షల విరాళాలు ప్రకటించారు. దీనికి సంబంధించిన సొమ్మును జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ కు చెక్కుల రూపంలో సోమవారం అందజేశారు. ఇటీవల మైలవరంలో పి-4 కార్యక్రమం ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా పేద కుటుంబం నాదుకోవడానికి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు రూ.5లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. మైలవరంలో అన్నక్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా అన్న క్యాంటీన్ నిర్వహణ నిమిత్తం రూ.5లక్షల రూపాయలు విరాళాన్ని కూడా అదే రోజు ప్రకటించారు. జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామంలో సోమవారం సీఎం చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినులకు స్కాలర్షిప్లు అందజేసే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ కు రూ.10 లక్షల విలువైన రెండు చెక్కులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు , సతీమణి శ్రీమతి శిరీష అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ దాతృత్వాన్ని అందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చైనాలో ప్రైవేట్ స్కూల్స్ బ్యాన్

**- విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**

చైనా, న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: చైనా ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. విద్యను కేవలం ఒక హక్కుగా చూడాలే తప్ప, దానిని వ్యాపారంగా మార్చి లాభాలు ఆర్జించకూడదని ప్రైవేట్ పాఠశాలల నిర్వహణపై కీలక ఆంక్షలు విధించింది. పేద మధ్యతరగతి కుటుంబాలపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఆర్థిక అంతరాలను తగ్గించి అందరికీ నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందించడం లక్ష్యంగా 6 నుంచి 15 ఏళ్ల వయసున్న పిల్లలకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా విద్యాబోధన చేయాలని ఆదేశించింది. ఇకపై వ్యాపారవేత్తలు ప్రైవేట్ పాఠశాలలు నడపకూడదని నిషేధం విధించింది. రిపోర్టుల ప్రకారం.. 2026 విద్యాసంవత్సరానికి గాను కొన్ని మార్గదర్శకాలు రూపొందించింది. నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలలన్నీ తప్పనిసరిగా లాభాపేక్ష లేని సంస్థలుగా నమోదు చేసుకోవాలి. 6 నుంచి 15 ఏళ్ల వయస్సు గల పిల్లలకు నిర్బంధ విద్యను అందించాలి. ప్రైవేట్ వ్యక్తులు లేదా వ్యాపారవేత్తలు లాభాల కోసం కొత్తగా ప్రైవేట్ పాఠశాలలను స్థాపించడంపై పూర్తి నిషేధం విధించారు. తొమ్మిదేళ్ల నిర్బంధ విద్యా కాలంలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయకుండా, నాణ్యమైన విద్యను అందించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకోనుంది. పాఠశాల గంటల తర్వాత ఇచ్చే ప్రైవేట్ ట్యూషన్ల పై కూడా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుంది.

## కనుల విందుగా కొండపల్లి బొమ్మల పండుగ

**కొండపల్లి బొమ్మల పండుగలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్**



విజయవాడ, ఏప్రిల్ 20 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అతి సమీపంలో ఉన్న కొండపల్లిని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని, మన సంస్కృతి సాంప్రదాయాలకు కొండపల్లి బొమ్మలు ప్రతీక అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం పురస్కరించుకొని కొండపల్లి బొమ్మల కాలనీలో గత మూడు రోజుల నుంచి అంగ రంగ వైభవంగా జరుగుతున్న బొమ్మల పండుగ కార్యక్రమం సోమవారం రాత్రితో ముగిసింది. ముగింపు ఉత్సవాల్లో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారితో పాటు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సీఎం చంద్రబాబు 76వ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కేకును కట్ చేశారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మంత్రి దుర్గేష్ ను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మైలవరం ఎమ్మెల్యే వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ వారసత్వ పండగతో కొండపల్లి బొమ్మకు జీవం పోసినట్లు అయిందన్నారు. బొమ్మల కళాకారులకు మరింత చేయూతనిచ్చేందుకు అందరూ ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఏడాది బొమ్మల పండుగకు బంధువులు, స్నేహితులను కూడా తీసుకురావాలని స్థానిక ప్రజలకు సూచించారు. చారిత్రకమైన కొండపల్లి కోట, బొమ్మకు తోడుగా భవిష్యత్తులో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో నియోజకవర్గంగా కొండపల్లి పేరునే తీసుకు రావాలన్నారు. కొండపల్లి ఖిల్లాపై పర్యాటక రంగ అభివృద్ధికి తగు చర్యలు చేపట్టాలని మంత్రి దుర్గేష్ ను కోరారు. 2014-19 మధ్యకాలంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఖిల్లాపై లేజర్ షో ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం ఖిల్లా అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. కొండపల్లి బొమ్మను లోకల్ బ్రాండ్ నుంచి గ్లోబల్ హెరిటేజ్ బ్రాండ్ స్థాయికి తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. బొమ్మల పండుగను స్థానికులు, కళాభిమానులు పెద్ద ఎత్తున ఆదరించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా 'రెజొనెన్స్ కే.జి. వర్సిటి గ్రాడ్యుయేషన' వేడుకలు

**ముఖ్య అతిథి యురాలజిస్టు డాక్టర్ జి.రాఘవేంద్ర**

**ఖమ్మం, చేతుల మీదుగా విద్యార్థులకు స్నాతకోత్సవ పట్టాలు**

ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం నగరంలో గల శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ జి.రాఘవేంద్ర, యురాలిజిస్టు ఖమ్మం, స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కష్ణవేణి లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి గ్రాడ్యూషన్-డే ను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ కే.జి. విద్యార్థులు స్నాతకోత్సవ వేషాధారణలో వేదికపై వారు హుషారుగా పట్టాలు అందుకున్నారు. కిండర్ గ్రాడ్యుయేట్స్ ఆట, పాటలతో ప్రాంగణం అంతా పండుగను తలపించేలా అందరిని ఆనంద పరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ జి.రాఘవేంద్ర, యురాలిజిస్టి ఖమ్మం మాట్లాడుతూ కె.జి. విద్యార్థులలో ఈ గ్రాడ్యుయేషన్ నూతన ఉత్సాహం కలిగిస్తుంది. నర్సరీ, ఎల్.కే.జి, యు.కే.జి. తరగతులను పూర్తి చేసుకొని మొదటి తరగతిలో అడుగు పెట్టబోతున్న కే.జి. విద్యార్థులందరికి మనస్ఫూర్తిగా అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తూ విద్యార్థులు వేసవి సెలవులలో అమ్మమ్మ, నానమ్మ ఇండ్లకు, బంధువుల ఇండ్లకు వెళ్తూ అందరితో కలిసిమెలిసి ఉండడం వలన మంచి విలువలు, అలవాట్లు, మానవ సంబంధాలు పెరుగుతాయని తెలియజేసి యూనివర్సిటి స్థాయిలో డిగ్రీ పూర్తి చేసుకునే విద్యార్థులకు డిగ్రి పట్టా ఇస్తున్నట్లుగా కే.జి.గ్రాడ్యుయేషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మరువలేని తీపి జ్ఞాపకంగా, ప్రోత్సాహన్ని కలిగిస్తున్న స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ యాజమాన్యానికి




అభినందనలు తెలియజేశారు. డైరెక్టర్ కె.శ్రీధర్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులే పిల్లలకు మొదటి ఉపాధ్యాయులు అని, వారు తమ పిల్లల కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కెటాయించాలని, పిల్లలు అడిగే వివిధ ప్రశ్నలకు మనం ఎంతో ఓపికగా సమాధానం చెప్పాలని కోరారు. దానివలన చిన్నారులలో మానసిక ఉల్లాసం పెరిగి చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుంటారంటూ తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యం నుండే వారి పనులు వారు చేసుకునేలా సూచించడం వలన వారిలో శమైక జీవన సౌందర్యాన్ని తెలుసుకోగలగడంతో పాటు భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దబడుతారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు అందరి విద్యార్థుల మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నామంటూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రణాళికలతో కూడిన బోధన చేస్తూన్నమంటూ వేసవి సెలవులలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ విద్యార్థులకు అభినందలను, ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఇటువంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం వలన చిన్నారులకు స్కూల్‌పై, చదువుపై ఆసక్తి కలిగి ఉత్సాహంగా, ఆనందంగా స్కూలుకు వస్తారంటూ వివిధ వేషాధారణలతో వచ్చిన చిన్నారులను ఆశీర్వదిస్తూ ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.



## పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనం పై ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20, (నేటి శు భోదయ), ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం టేకులపల్లి మండలం లోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిస్థితులు, వంట తయారీ ప్రక్రియను తనిఖీ చేసి, విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ్యం పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు .ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించిన కలెక్టర్, అది ఎప్పుడు ఏర్పాటు చేశారో, గత రెండు సంవత్సరాలుగా ఎందుకు వినియోగంలో లేదో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు పాఠశాలలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా సమస్య ఉండటంతో ప్లాంట్‌ను ఉపయోగించ లేకపోతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తక్షణమే



త్రీఫేస్ కరెంట్ సమస్యను పరిష్కరించి ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం టేకులపల్లి మండలం సంద్యా తండాలోని ఏకలవ్య పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సదుపాయాలు, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించి రోజువారీ శుభ్రత నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని , పాఠశాలలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగు పరచాలని, సంబంధిత సిబ్బంది క్రమం తప్పకుండా శుభ్రత పనులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైనింగ్ హాల్‌ను పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేసి, నిర్దేశిత మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాలను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌లో ఉంచిన కూరగాయలను పరిశీలించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తాజా కూరగాయల ను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. కూరగాయలను నేలపై ఉంచడంపై వార్డెన్‌ను ప్రశ్నించి, వెంటనే ర్యాక్‌లు ఏర్పాటు చేసి శుభ్రంగా నిల్వ చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తాసిల్దార్ వీరభద్రం, ప్రిన్సిపల్ రవీంద్ర, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి చిన్నారి ఆర్థిక సహాయం




ఖమ్మం, నేటి శుభోదయ : శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికిచిన్నారి అక్కి బెన్సిక తనకు దాచుకున్న పాకెట్ మనీ నుంచిసుమారు రూ 775/-లను సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేసింది. ఈ చిన్న వయసులోనే సేవాభావాన్ని చూపించిన అక్కి బెన్సికనుఆలయ చైర్మన్, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు కమిటీ సభ్యులు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.

## మొక్కజొన్న రైతులను ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదు

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్**

ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి ఎగుమతి దిగుమతుల పేరుతో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్ పేర్కొన్నారు. సోమవారం వైరాలో జరిగిన రైతు సంఘ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా దొండపాటి రమేష్ మాట్లాడుతూ ఎకరానికి 60 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటను ప్రభుత్వ మద్దతు ధర కి అమ్ముకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.

మొక్కజొన్న రైతులు పడాల్సిన పరిస్థితి ఏర్పడటం చాలా దురదృష్టకరమని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో విస్తారణంగా మొక్కజొన్న సాగు చేసిన విషయం అధికారులకు తెలుసు అయినా ముందస్తు ప్రణాళిక బద్ధంగా మొక్కజొన్న కొనుగోలు విషయం లో జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొక్కజొన్న పంటకు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కావాల్సిన ధాన్యం బస్తాలు ట్రాన్స్పోర్ట్ సౌకర్యంలో ఎగుమతులు దిగుమతులు సక్రమంగా నిర్వహించుకోవడం వల్ల మొక్కజొన్న ధాన్యం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు.

తక్షణమే రైతుల దగ్గర నుండి మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్య తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## గర్భిణీ స్త్రీల కోసం ఉచిత నేచురల్ డెలివరీ యోగా తరగతులు ఆదర్శ హాస్పిటల్ సేవా కార్యక్రమం ఘన ప్రారంభం

**ప్రారంభించిన ముఖ్య అతిథి**
**తెలంగాణ బీజేపీ రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**
**సహజ ప్రసవం ను ప్రోత్సహిస్తున్న ఆదర్శ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ స్వప్న**
**యోగా శిక్షణ ఇచ్చిన ట్రైనర్ హేమలత**
**పాల్గొన్నావారు కరాటే మాస్టర్ స్వాతి**

వికారాబాద్ 20ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ పట్టణంలో సమాజ ఆరోగ్యాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా ఆదర్శ హాస్పిటల్ మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండి సహజ ప్రసవం సులభంగా జరిగేలా చేయాలనే లక్ష్యంతో ఉచిత నేచురల్ డెలివరీ యోగా తరగతులను ప్రారంభించడం విశేషంగా నిలిచింది. నేటి కాలంలో సిజేరియన్ ప్రసవాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సహజ ప్రసవాన్ని ప్రోత్సహిస్తూ ఉచిత యోగా తరగతులను అందించడం సమాజంలో చర్చనీయాంశంగా మారింది. ఈ సేవా కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ తెలంగాణ డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ప్రారంభించి హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం కేవలం కుటుంబానికే కాదు, సమాజానికి కూడా ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ తరహా కార్యక్రమాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉన్న గర్భిణీలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ మరియు డాక్టర్ స్వప్న ముందుండి ఏర్పాట్లు చేశారు. గర్భధారణ సమయంలో శారీరక, మానసిక ఆరోగ్యం అత్యంత కీలకమని వారు వివరించారు. యోగా సాధన ద్వారా గర్భిణీలు శరీరాన్ని బలంగా ఉంచుకోవడంతో పాటు




మానసిక ప్రశాంతతను పొందగలరని చెప్పారు. ప్రసవ సమయంలో ఎదురయ్యే భయం, ఒత్తిడిని తగ్గించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రస్తుతం అనేక ఆసుపత్రులు శస్త్రచికిత్సల వైపు మొగ్గు చూపుతున్న సమయంలో సహజ ప్రసవాన్ని ప్రోత్సహిస్తూ ఉచితంగా యోగా తరగతులు నిర్వహించడం ఆదర్శ హాస్పిటల్ సేవాభావాన్ని చాటుతోంది. "గర్భిణీలకు ఆరోగ్యకరమైన సేవలు అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాం. ఫీజులు పెరుగుతున్న ఈ కాలంలో ఉచితంగా ఆరోగ్య సేవలను అందించడం ద్వారా సమాజానికి మా వంతు సేవ అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం" అని నిర్వాహకులు తెలిపారు. యోగా తరగతుల ద్వారా గర్భిణీలు శారీరకంగా బలంగా, మానసికంగా ధైర్యంగా మారడమే కాకుండా శ్వాసాభ్యాసాలు, శరీర సమతుల్యత, మానసిక స్థైర్యం పెంపొందించుకోవచ్చు. ప్రసవ సమయంలో సహజంగా ఎదురయ్యే నొప్పులను తట్టుకునే శక్తి పెరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈ తరగతులు గర్భిణీలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చేలా రూపొందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ హేమలత, కరాటే మాస్టర్ స్వాతి, హాస్పిటల్ సిబ్బంది మరియు పలువురు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి విజయవంతమైంది. పాల్గొన్న గర్భిణీలు ఇలాంటి అవకాశాన్ని అందించినందుకు హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజ ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు. గర్భిణీలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యకరమైన ప్రసవానికి సిద్ధం కావాలని హాస్పిటల్ యాజమాన్యం పిలుపునిచ్చింది. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించాలని సంకల్పించిన ఆదర్శ హాస్పిటల్, సమాజ సేవలో ముందుండాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇలాంటి కార్యక్రమాలు గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు సహజ ప్రసవంపై విశ్వాసాన్ని పెంచే దిశగా కీలక పాత్ర పోషిస్తాయని నమ్మకం వ్యక్తమవుతోంది. సమాజంలో ఆరోగ్యకరమైన తల్లులు, ఆరోగ్యవంతమైన శిశువులు పెరిగేలా ఈ కార్యక్రమం మార్గదర్శకంగా నిలవనుంది.





# ఆయిషా శర్మ గ్లామర్ డోస్.. కుర్రాళ్లకు ఫుల్ ట్రీట్!



బాలీవుడ్ భామ నేహా శర్మ సోదరిగా పరిచయమైన అయిషా శర్మ, ఇప్పుడు తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. కేవలం మ్యూజిక్ వీడియోలకే పరిమితం కాకుండా, సోషల్ మీడియాలో తన గ్లామర్ పవర్ చూపిస్తూ ఫాలోయింగ్‌ను విపరీతంగా పెంచుకుంటోంది. తాజాగా వెకేషన్‌లో ఆమె దిగిన హాట్ ఫోటోలు నెట్టింట సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. వేసవి తాపాన్ని మరింత పెంచేలా ఆయిషా చేసిన ఈ గ్లామర్ షో ఇప్పుడు కుర్రాళ్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఒంటరితనంలోని సుఖం: టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ల డైలమా వెకేషన్ ఫోటోలతో సెగలు పుట్టిస్తోంది: ఆయిషా శర్మ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటుందో మనందరికీ తెలిసిందే. తాజాగా ఆమె తన వెకేషన్ నుంచి కొన్ని ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ ఫోటోల్లో ఆయిషా మోనోకినీ ధరించి తన అందాలను ఆరబోస్తూ కనిపించింది. సముద్రపు ఒడ్డున ప్రకృతిని ఆస్వాదిస్తూనే, తన హాట్ లుక్స్‌తో ఇంటర్నెట్‌లో సెగలు పుట్టిస్తోంది. ఈ



వేసవి కాలంలో ఆమె షేర్ చేసిన ఈ ఫోటోలు చూస్తుంటే కుర్రాళ్లకు చెమటలు పట్టడం ఖాయం అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

### - బాలీ రిసార్టులో -రాజా సాబ్- బ్యూటీ..

మన బీచ్‌లేవీ నచ్చవెందుకు? సోషల్ మీడియాలో పెరిగిన క్రేజ్: కెరీర్ ప్రారంభంలో నేహా శర్మ సోదరిగానే అందరికీ తెలిసినా, ఇప్పుడు ఆయిషా తనకంటూ ఒక సొంత ఫ్యాన్ బేస్‌ను క్రియేట్ చేసుకుంది. సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నిస్తూనే, నిత్యం ఫిట్‌నెస్ మరియు గ్లామర్ ఫోటోషూట్‌లతో వార్తల్లో నిలుస్తోంది. ఆయిషాకు ఫిట్‌నెస్ అంటే చాలా ప్రాణం, అందుకే ఆమె బాడీ ఎప్పుడూ పర్‌ఫెక్ట్ షేప్‌లో ఉంటుంది. ఆ పర్‌ఫెక్ట్ ఫిగర్‌తో ఆమె చేసే గ్లామర్ అటాక్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

### ప్రభాస్ తర్వాత ఈ హీరో ఒక్కడికే ఆ ఛాన్స్!

మ్యూజిక్ వీడియోల నుంచి సినిమాల వరకు: ఆయిషా శర్మ కేవలం ఫోటోలకే పరిమితం కాకుండా పలు మ్యూజిక్ వీడియోల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే కొన్ని బాలీవుడ్ చిత్రాల్లో కూడా మెరిసింది. సినిమాల పరంగా బిజీగా ఉంటూనే, తన ఫాలోవర్లను అలరించడంలో ఎప్పుడూ ముందుంటుంది. ఇక ఆయిషా స్టైల్ మరియు ఆమె డ్రెస్సింగ్ సెన్స్ చాలా డిఫరెంట్‌గా ఉంటాయి. అందుకే ఆమె ఏ ఫోటో పెట్టినా అది క్షణాల్లో వైరల్ అయిపోతుంది. తాజాగా షేర్ చేసిన మోనోకినీ ఫోటోలు కూడా అదే రేంజ్‌లో దూసుకుపోతున్నాయి

### - వయసుకు, క్రేజ్‌కు మించి సినిమాలు చేస్తున్నాడా

ఫ్యాన్స్ కు ఫుల్ విందు: ఆయిషా శర్మ షేర్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. గ్లామర్ డోస్ పెంచి కుర్రాళ్లకు ఫుల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పవచ్చు. భవిష్యత్తులో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో ఆమె వెండితెరపై మెరవాలని అభిమానులు కోరుకుంటున్నారు. గ్లామర్ మరియు టాలెంట్ ఉన్న ఈ బ్యూటీకి ఏదైనా పెద్ద హిట్ తగిలితే స్టార్ హీరోయిన్ అవ్వడం ఖాయం. అప్పటి వరకు ఆయిషా ఇచ్చే ఈ గ్లామర్ ట్రీట్‌ను ఎంజాయ్ చేయాల్సిందే.

# ప్రభాస్ తర్వాత ఈ హీరో ఒక్కడికే ఆ ఛాన్స్!

**భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రస్తుతం పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ తర్వాత ఆ స్థాయి భారీ ప్రాజెక్టులతో.. పక్కా ప్రణాళికతో దూసుకుపోతున్న ఏకైక హీరోగా రణబీర్ కపూర్ నిలుస్తున్నారు.**



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రస్తుతం పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ తర్వాత ఆ స్థాయి భారీ ప్రాజెక్టులతో.. పక్కా ప్రణాళికతో దూసుకుపోతున్న ఏకైక హీరోగా రణబీర్ కపూర్ నిలుస్తున్నారు. రణబీర్ ప్రస్తుతం నటిస్తున్న ఐదు చిత్రాలను పరిశీలిస్తే..ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా అత్యంత వైవిధ్యమైన కంటెంట్ తో రూపొందుతున్నాయి. నటుడిగా తనలోని భిన్న కోణాలను ఆవిష్కరించుకునేందుకు అతడు సిద్ధమవుతున్న తీరు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా ఆదిత్య ధర్ దర్శకత్వంలో వస్తున్న -లవ్ అండ్ వార్- చిత్రంలో రణబీర్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారనే వార్త సినిమాపై అంచనాలను పెంచేసింది. ఒంటరితనంలోని సుఖం: టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ల డైలమా మరోవైపు నితీష్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న -రామాయణం- చిత్రం ఇందుకు పూర్తి భిన్నమైనది. ఇందులో రణబీర్ పరమ పవిత్రమైన, ఆదర్శవంతమైన శ్రీరాముడి పాత్రలో నటిస్తున్నారు. ఈ ఏడాది దీపావళికి రామాయణం మొదటి భాగం.. వచ్చే ఏడాది దీపావళికి రెండో భాగం విడుదల కానున్నాయి. విశేషం ఏమిటంటే.. ఈ రెండు ఆధ్యాత్మిక చిత్రాల మధ్యలో జనవరి చివరి వారంలో నెగెటివ్ షేడ్ ఉన్న -లవ్ అండ్ వార్- విడుదల కానుంది. ఒకే సమయంలో ఆదర్శప్రాయమైన దైవ సమానమైన పాత్రలోనూ... రాక్షస ప్రవృత్తి ఉన్న పాత్రలోనూ కనిపించడం రణబీర్ తీసుకున్న అతిపెద్ద సవాలుగా భావించవచ్చు.చాశ్రీంశీ =ము - బాలీ రిసార్టులో -రాజా సాబ్- బ్యూటీ.. మన బీచ్‌లేవీ నచ్చవెందుకు? కేవలం ఇవే కాకుండా.. రణబీర్ తదుపరి చిత్రాల ఎంపిక కూడా ఉత్కంఠను కలిగిస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న -యానిమల్ పార్క్- (యానిమల్ సీక్వెల్) 2028లో విడుదల కానుంది. ఇది ఒక పక్కా సోషల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను రక్తి కట్టించనుంది. ఆ తర్వాత సోషియో-ఫాంటసీ జోనర్‌లో -బ్రహ్మాస్త్ర పార్ట్ 2స- రాబోతోంది. ఇలా వరుసగా ఐదు చిత్రాల్లో ఐదు విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలను పోషిస్తూ.. రణబీర్ తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఒకే తరం ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతిని అందించడమే అతడి లక్ష్యంగా కనిపిస్తోంది.- వయసుకు, క్రేజ్‌కు మించి సినిమాలు చేస్తున్నాడా అయితే ఒక పాత్రలో శ్రీరాముడిగా చూసిన ప్రేక్షకులే.. మరో సినిమాలో మరో పాత్రలో నెగెటివ్ షేడ్స్‌లో చూడగలరా అనే సందేహాలు కొందరిలో వ్యక్తమవుతున్నాయి. పరిణతి చెందని ఒక సెక్షన్ రాముడిగా చూసిన తర్వాత అతడిని రాక్షసుడిగా చూడలేమని వాదిస్తున్నా.. మెజారిటీ సినీ విశ్లేషకులు మాత్రం నటుడు ఎల్లప్పుడూ అన్ని రకాల పాత్రల్లోనూ మెప్పించాలని అభిప్రాయపడుతున్నారు. పాత్రకు, నటుడికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అర్థం చేసుకునే స్థాయికి నేటి ప్రేక్షకులు చేరుకున్నారని విశ్లేషిస్తున్నారు. రణబీర్ ప్రతి ఎంపికా అతడిలోని నటనా వైవిధ్యాన్ని నిరూపించడానికి ఒక గొప్ప వేదిక - స్టన్నింగ్ లుక్‌లో మెరిసిన నోరా ఫతేహి ఈ క్రమంలో రణబీర్ కపూర్ భారతీయ దిగ్గజ నటుల బాటలో నడుస్తున్నారని చెప్పవచ్చు. గతంలో నవరస నటసార్వభౌముడు ఎన్టీఆర్ వంటి వారు ఒకే సినిమాలో హీరోగానూ, విలన్‌గానూ నటించి మెప్పించారు. ఒకే చిత్రంలో నాలుగైదు పాత్రల్లో నటించిన ఘనత లెజెండరీ ఎన్టీఆర్ కి ఉంది. జానపద, పౌరాణిక చిత్రాల్లో రాముడిగా అలరించి, అదే సమయంలో రావణుడిగా, దుర్యోధనుడిగాను అదరగొట్టిన ఘనత అన్నగారిది. నేటితరం హీరోలు కూడా అదే స్ఫూర్తితో అన్ని రకాల పాత్రలను పోషించి బాక్సాఫీస్ వద్ద తమ సత్తా చాటాల్సి ఉంటుంది. రణబీర్ కపూర్ ఎంచుకున్న ఈ మార్గం అతడిని భారతీయ చిత్ర పరిశ్రమలో బిగ్గెస్ట్ కాంపిటీటర్‌గా నిలబెడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# సల్మాన్ హీరోయిన్‌ని టచ్ చేసిన సౌత్ నిర్మాత ఎవరు

**ఈ జాబితాలో ఇప్పటికే చాలా మంది హీరోయిన్‌లు, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌లు చేరగా తాజాగా ఈ జాబితాలో బాలీవుడ్ హీరోయిన్ డైసీషా చేరింది.**



ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్ గురించి ఎవరో ఒకరు ఏదో ఒక సందర్భంలో బయటపెడుతూ తమకు ఎదురైన చేదు అనుభవాల్ని గుర్తు చేసుకుంటూ సంచలన విషయాల్ని వెల్లడిస్తున్నారు. ఈ జాబితాలో ఇప్పటికే చాలా మంది హీరోయిన్‌లు, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌లు చేరగా తాజాగా ఈ జాబితాలో బాలీవుడ్ హీరోయిన్ డైసీషా చేరింది. అయితే దక్షిణాది దర్శక నిర్మాతలపై ఆరోపణలు చేయడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దక్షిణాది చిత్రాల్లో నటించడం.. ఆ తరువాత కొన్నేళ్లకు అవకాశాలు తగ్గడంతో అక్కడి వారిపై విమర్శలు చేయడం బాలీవుడ్ హీరోయిన్‌లకు ఈ మధ్య అలవాటుగా మారింది.

### - ఒంటరితనంలోని సుఖం

టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ల డైలమా ఆ మధ్య రాధికా ఆప్టే, తాప్సీ దక్షిణాదిపై విమర్శలు చేయడం తెలిసిందే. అయితే డైసీషా మాత్రం కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. బాలీవుడ్ సినిమాలతో పాటు తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో నటించిన డైసీ షా హేట్ 3 సినిమాతో పాపులారిటీని సొంతం చేసుకుంది. అయితే ఓ దక్షిణాది సినిమా ఆడిషన్ టైమ్‌లో తనకు చేదు అనుభవం ఎదురైందని తెలిపి షాక్ ఇచ్చింది. దక్షిణాది చిత్ర నిర్మాతలలో ఒకరు నన్ను దారుణంగా తాకారు. కాస్టింగ్ కోసం ముంబై వచ్చిన ఆయన హీరోయిన్‌ల ఎంపిక కోసం కొంత మందిని ఆడిషన్ కోసం రమ్మన్నారు. దాంతో ఆరు నుంచి ఏడుగురు అమ్మాయిలం ఆయన ఆడిషన్ కోసం వెళ్లాం. ఈ క్రమంలో ఆయన మాలోని ఒక్కొక్కరిని ఆయన విడి విడిగా కలుస్తున్నారు. ఆ సమయంలో నేను కూడా లోపలికి వెళ్లాను. ఆడిషన్ పేరుతో ఆయన నన్ను తాకడం, చేయి పట్టుకోవడం నాకు నచ్చలేదు- అని తెలిపింది డైసీషా.- బాలీ రిసార్టులో -రాజా సాబ్- బ్యూటీ.. మన బీచ్‌లేవీ నచ్చవెందుకు నన్ను ఎవరైనా తాకితే నాకు భయంగా ఉంటుంది. నేను మసాజ్‌లు చేయించకోకపోవడానికి కారణం నన్ను మరొకరు తాకడం ఇష్టం లేకనే. ఒక మహిళ తాకినా నాకు నచ్చదు.

**ఇక పురుషులు తాకితే అంతే.**

అందుకే నాకు ఆయన తాకడం నచ్చలేదు. ఆడిషన్ తరువాత నేను ఆయనకు మళ్లీ ఫోన్ చేస్తానని చెప్పి వచ్చేశాను. ఆ తరువాత ఆయనకు ఫోన్ చేయలేదు- అంటూ చెప్పుకొచ్చింది. ఇటీవల ఓ ఇన్‌ఫ్లూయెన్సర్ కాస్టింగ్ కౌచ్ గురించి సంచలన వ్యాఖ్యలు చేయడం, టాలీవుడ్ నిర్మాతపై సంచలన ఆరోపణలు చేయడం తెలిసిందే.

# విష్ణుప్రియకు ఇప్పుడు నెలకు రూ.23 లక్షలా



### డిజిటల్ మీడియా కాలంలో ఏది ఎప్పుడు వైరల్ అవుతుందో అంచనా వేయడం కష్టం

డిజిటల్ మీడియా కాలంలో ఏది ఎప్పుడు వైరల్ అవుతుందో అంచనా వేయడం కష్టం. కొన్ని సందర్భాల్లో విమర్శలే వ్యక్తిగత ప్రచారానికి హెల్ప్ చేస్తుంటాయి. ప్రస్తుతం బుల్లితెర నటి, బిగ్ బాస్ ఫేమ్ విష్ణుప్రియ భీమినేని విషయంలో ఇదే చర్చ నడుస్తోంది. ఆమెపై నమోదైన కేసు ఒకవైపు వివాదానికి దారి తీస్తే, మరోవైపు ఆర్థికంగా మాత్రం లాభాలను తెచ్చిపెట్టిందన్న ప్రచారం హాట్ టాపిక్ గా మారింది. విష్ణుప్రియ తన ఇన్ స్టాగ్రామ్ లో ప్రత్యేక కంటెంట్ కోసం సబ్ స్క్రిప్షన్ విధానం అమలు చేస్తున్నారు. ఒక్కో యూజర్ నుంచి రూ.399 వసూలు చేస్తోంది. అయితే, విజయవాడలో చాxాఖీ నాయకులు అశ్లీల కంటెంట్ ప్రోత్సహిస్తున్నారంటూ ఫిర్యాదు చేయకముందు వరకు ఆమె సబ్ స్క్రైబర్ల సంఖ్య పరిమితంగా ఉందని సమాచారం. కేసు నమోదు ముందు సుమారు 1,892 మంది మాత్రమే సబ్‌స్క్రైబర్లు ఉండగా, ఈ లెక్కన ఆమెకు నెలకు సుమారు రూ.7.5 లక్షల ఆదాయం వచ్చినట్లు అంచనా.

### - ఒంటరితనంలోని సుఖం:

టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్. బ్యాచిలర్ల డైలమా కేసు నమోదు తర్వాత పరిస్థితి ఒక్కసారిగా మారింది. మీడియా, సోషల్ మీడియాలో ఆ వివాదం పెద్ద ఎత్తున చర్చకు దారితీయడంతో ఆసక్తి పెరిగింది. దీంతో ఆమె సబ్‌స్క్రైబర్ల సంఖ్య వేగంగా పెరిగి 6 వేల మార్క్ ను దాటినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఆమె ఆదాయం నెలకు రూ.23 లక్షలకు పైగా చేరిందని అంటున్నారు. ఇదిలా ఉంటే, సబ్‌స్క్రిప్షన్ వ్యవస్థపై ఓ ఇన్ ఫ్లుయెన్సర్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. చాలా మందికి అసలు సబ్ స్క్రిప్షన్ ఆదాయం ఎలా వస్తుందో పూర్తిగా తెలియదని ఆయన పేర్కొన్నారు. ఉదాహరణగా, 1000 మంది రూ.100 చొప్పున చెల్లిస్తే లక్ష రూపాయలు రావాల్సి ఉంటుందని, కానీ వాస్తవంగా అంత మొత్తం క్రియేటర్ కు చేరదని వివరించారు. ఆయన చెప్పిన ప్రకారం, మొబైల్ యాప్ ల ద్వారా జరిగే చెల్లింపుల్లో ప్లాట్‌ఫారమ్ కమిషన్లు ఎక్కువగా ఉంటాయి.

### - బాలీ రిసార్టులో -రాజా సాబ్- బ్యూటీ..

మన బీచ్‌లేవీ నచ్చవెందుకు .ముఖ్యంగా యూజర్ల ద్వారా జరిగే లావాదేవీలలో యాపిల్, ఇన్‌స్టాగ్రామ్ వేర్వేరు శాతాల్లో కమిషన్ తీసుకుంటాయి. దీంతో చివరికి క్రియేటర్ చేతికి సుమారు 55 శాతం చేరుతుందని తెలిపారు. ఈ లెక్కన రూ.23 లక్షల గ్రాస్ ఆదాయం ఉంటే, వాస్తవంగా చేతికి వచ్చే మొత్తం దాదాపు రూ.13 లక్షల వరకు ఉండొచ్చని చెప్పారు. అంతేకాదు, ఆ మొత్తంలో నుంచి టాక్సులు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. కాబట్టి బయటకు కనిపించే మొత్తం ఆదాయం అంతా లాభం కాదని స్పష్టం చేశారు. అయితే ఆ విషయాన్ని తాను సమర్థించడం కాదని, కేవలం లెక్కలు చెప్పడమే తన ఉద్దేశమని పేర్కొన్నారు. మార్కెటింగ్ కోణంలో చూస్తే ఒక ఉదాహరణగా నిలుస్తుందని, వివాదం కారణంగా వచ్చిన అటెన్షన్, సోషల్ మీడియాలో వైరల్ అయిన కంటెంట్ వల్లే సబ్‌స్క్రైబర్ సంఖ్య పెరిగిందని అంటున్నారు. అటెన్షన్ అంటే డబ్బే అన్నది మరోసారి రుజువైందని చెబుతున్నారు.

# శర్వా - శ్రీను వైట్ల సినిమా పరిస్థితేంటీ




వరుస ఫ్లాపులతో సతమతమైన శర్వానంద్ ఈ ఏడాది ప్రారంభంలో సంక్రాంతి బరిలో నిలిచి -నారీ నారీ నడుమ మురారి- మూవీతో సూపర్ హిట్‌ని తన ఖాతాలో వేసుకున్న విషయం తెలిసిందే. వరుస ఫ్లాపులతో సతమతమైన శర్వానంద్ ఈ ఏడాది ప్రారంభంలో సంక్రాంతి బరిలో నిలిచి

### -నారీ నారీ నడుమ మురారి

మూవీతో సూపర్ హిట్‌ని తన ఖాతాలో వేసుకున్న విషయం తెలిసిందే. రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి బరిలో నిలిచి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. పోటీలో పెద్ద సినిమాతో పాటు చిన్న సినిమాలు కూడా ఉన్నా వాటన్నింటినీ ఓవర్ టేక్ చేసి సూపర్ హిట్ అనిపించుకుంది. దీంతో శర్వా మళ్లీ ట్రాక్‌లోకి వచ్చేశాడు. మాంచి జోష్ మీదున్నాడు

### ఒంటరితనంలోని సుఖం: టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ల డైలమా

-నారీ నారీ నడుమ మురారీ- సక్సెస్ తరువాత శర్వానంద్ నుంచి వచ్చిన మూవీ -బైకర్-. డా. రాజశేఖర్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై మంచి టాక్‌తో సూపర్ హిట్ అనిపించుకుంది. వసూళ్ల పరంగానూ మంచి ఫిగర్లని దాటిన ఈ మూవీపై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. కింగ్ నాగార్జున నుంచి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరకు సినిమాని, ఇందులో నటించిన నటీనటులని ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం ఈ మూవీ థియేటర్లలో విజయవంతంగా రన్నవుతోంది.

### - బాలీ రిసార్టులో -రాజా సాబ్- బ్యూటీ..

మన బీచ్‌లేవీ నచ్చవెందుకు? ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత శర్వానంద్ డైరెక్టర్ శ్రీను వైట్లతో ఓ భారీ మూవీకి శ్రీకారం చుడుతున్నాడంటూ వార్తలు షికారు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ వారు అత్యంత భారీ బడ్జెట్‌తో తెరపైకి తీసుకురాబోతున్నారు. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ చాలా రోజులుగా జరుగుతోంది. గత కొంత కాలంగా తన క్రేజ్‌ని కోల్పోయిన శ్రీను వైట్ల ..శర్వా సినిమాతో మళ్లీ ట్రాక్‌లోకి రావాలనే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇందులో భాగంగానే శర్వాతో ట్రావెల్ అవుతున్నారు.

### - ప్రభాస్ తర్వాత ఈ హీరో ఒక్కడికే ఆ ఛాన్స్!

శ్రీను వైట్ల శైలి కామెడీతో సాగే యాక్షన్ ఎంటర్ టైనర్‌గా దీన్ని తెరపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ని స్టార్ట్ చేసి 2027 సంక్రాంతికి సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేశారు. కానీ అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. దానికి ప్రధాన కారణం ఈ మూవీ అనుకున్న టైమ్‌కి పట్టాలెక్కేలా కనిపించకపోవడమే. కారణం బడ్జెట్. ముందు అనుకున్న బడ్జెట్‌కు మించి అవుతుండటంతో మేకర్స్ వెనకడుగు వేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో ఈ సినిమా మేకర్స్ నుంచి చేతులు మారే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. వరుస ఫ్లపులతో ఫామ్‌ని కోల్పోయిన శ్రీను వైట్లతో భారీ బడ్జెట్ సినిమా చేయడం ప్రమాదమని మేకర్స్ భయపడుతున్నారట. ఆ కారణంగానే వెనకడుగు వేస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ మూవీకి -జార్జ్ కృష్ణ- అనే టైటిల్ వినిపిస్తోంది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .